జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV) ఛానల్
బహుజన భావజాలంతో
అప్రతిహతంగా బహుజన మేధావులను సైతం అబ్బుర పరుస్తూ
తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో దూసుకుపోతున్న
MASTER KEY (AMBEDKAR TV) CHANNEL కు
విలేకరులు కావలెను
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
కొత్తవారికి అవకాశం కల్పించబడును
ఆసక్తిగలవారు
ఈ క్రింది నెంబర్లల్లో సంప్రదించగలరు:
6300015804, 8886911944, 8919820678

సంపుటి 12 సంచిక 218 విశాఖపట్నం | ఆదివారం 25 ఏప్రిల్ 2021 | 8 పేజీలు | వెల : 5.00

## సీజేఐగా జస్టిస్ ఎన్‌వి.రమణ ప్రమాణ స్వీకారం



న్యూఢిల్లీ, ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ నూతలపాటి వెంటక రమణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. జస్టిస్ బాబ్డే పదవీ కాలం ముగియడంతో ఆయన స్థానంలో 48వ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఉదయం 11 గంటలకు జస్టిస్ ఎన్వీ రమణతో రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ప్రమాణం స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, కేంద్రమంత్రులు, న్యాయమంత్రిత్వ శాఖ ఉన్నతాధికారుల, జస్టిస్ ఎన్వీ రమణ కుటుంబ సభ్యులు హాజరయ్యారు. 1957 ఆగష్టు 27 వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లా పొన్నవరం గ్రామంలో జన్మించిన ఎన్వీ రమణ.. 2000 సంవత్సరంలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా ఎంపికయ్యారు. ఆ తర్వాత ఏపీ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా, ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించారు. 2014 ఫిబ్రవరి 17 వ తేదీన ఎన్వీ రమణ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా వచ్చారు. జూన్ 27, 2000లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా నియమితులయ్యారు. దేశ అత్యున్నత న్యాయ పీఠం అధిష్టించిన రెండో తెలుగు వ్యక్తిగా జస్టిస్ ఎన్వీ రమణ చరిత్ర సృష్టించారు. గతంలో 1966-67లో జస్టిస్ కోకా సుబ్బారావు సీజేఐ పనిచేశారు. 54 ఏళ్ల తర్వాత మళ్లీ తెలుగు వ్యక్తి అత్యున్నత న్యాయం పీఠం ఎక్కారు. వచ్చే ఏడాది ఆగస్టు 26 వరకు అంటే 16 నెలల పాటు జస్టిస్ ఎన్వీ రమణ చీఫ్ జస్టిస్‌గా కొనసాగనున్నారు. ప్రస్తుతం దేశాన్ని కరోనా మహమ్మారి వణికిస్తున్న వేళ సీజేఐగా జస్టిస్ ఎన్వీ రమణ బాధ్యతలు చేపడుతున్నారు. కరోనా నియంత్రణ అంశంపై సుమోటో కేసును సీజేఐగా జస్టిస్ ఎన్వీ రమణ విచారణ జరుపబోతున్నారు.

## చీఫ్‌జస్టిస్ ఎన్వీ.రమణకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం జగన్



అమరావతి,ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: సుప్రీంకోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తిగా శనివారం ప్రమాణస్వీకారం చేసిన జస్టిన్ నూతలపాటి వెంకట రమణకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎన్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఆయన తన అధికారిక ట్విటర్ ఖాతా నుంచి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు కూడా జస్టిస్ ఎన్వీ రమణకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బాబ్డే పదవికాలం ముగియడంతో తదుపరి సుప్రీంకోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్వీ రమణ నియమితులయ్యారు. భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్వీ రమణను రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయించారు. కరోనా నేపథ్యంలో ఈ కార్యక్రమానికి కొద్ది సంఖ్యలోనే అతిథులు హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి, ప్రధాని, పలువురు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, కేంద్రమంత్రులు, న్యాయశాఖ ఉన్నతాధికారులతో పాటు జస్టిస్ ఎన్వీ రమణ కుటుంబ సభ్యులు మాత్రమే పాల్గొన్నారు.

## భారత్ బయోటెక్, సీరం సంస్థలకు ఏపీ ప్రభుత్వం లేఖ




అమరావతి,ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: భారత్ బయోటెక్, సీరం సంస్థలకు ఏపీ ప్రభుత్వం శనివారం లేఖ రాసింది. రెండు సంస్థలు రూ. 4.08 కోట్ల డోసుల వ్యాక్సిన్లు సరఫరా చేయాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. సరిపడా డోసులను ఏపీకి అమ్మాలని భారత్ బయోటెక్, సీరం సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం అడిగింది. 2.4 కోట్ల మందికి రెండేసి డోసుల చొప్పున వ్యాక్సిన్ ఇవ్వాలని రెండు సంస్థలను ప్రభుత్వం కోరింది. కేంద్రం నిర్దేశించిన ధరకే వ్యాక్సిన్ సరఫరా చేయాలని ఏపీ ప్రభుత్వం లేఖలో పేర్కొంది. కరోనా వ్యాక్సిన్ల బిల్లు త్వరగానే చెల్లిస్తామన్న ఏపీ ప్రభుత్వం తెలిపింది.

## 17 పంచాయతీలకు జాతీయ అవార్డులు..

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవార్డులు ప్రదానం చేసిన ప్రధాని పాల్గొన్న సీఎం వైఎస్ జగన్, మంత్రి పెద్దిరెడ్డి**




అమరావతి,ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: గ్రామీణ ప్రాంతాల్లో 'స్థానిక పాలనా పరిస్థితుల' ఆధారంగా ఏటా కేంద్ర ప్రభుత్వం ప్రకటించే అవార్డులలో ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ ఏకంగా 17 అవార్డులను దక్కించుకుంది. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



అవార్డుల పోటీలో దేశవ్యాప్తంగా 74 వేల గ్రామ పంచాయతీలు పోటీ పడ్డాయి.

**దేశంలో ఎక్కువ అవార్డులు వచ్చిన నాలుగో రాష్ట్రం ఏపీ..**

ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ఏపీకి 17 అవార్డులు వచ్చాయని.. దేశంలో ఎక్కువ అవార్డులు వచ్చిన నాలుగో రాష్ట్రం ఏపీ అని ఆయన పేర్కొన్నారు. ఈ-గవర్నెన్స్ కింద ఆంధ్రప్రదేశ్‌కు అవార్డు వచ్చిందన్నారు. గాంధీ స్ఫూర్తితో సీఎం జగన్ సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చారని.. గ్రామ సచివాలయ వ్యవస్థ పనితీరు అద్భుతంగా ఉందని ఆయన పేర్కొన్నారు. గుంటూరు, కృష్ణా జిల్లా పరిషత్‌లకు అవార్డులు వచ్చాయని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు.

## రాష్ట్రాన్ని విద్యార్థులు ముందుకు తీసుకెళ్లాలి:ఆదిమూలపు




అనంతపురం, ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి:దేశాన్ని, రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ వ్యాఖ్యానించారు. శనివారం జేఎన్టీయూ స్నాతకోత్సవంలో గోల్డ్ మెడల్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆదిమూలపు మీడియాతో మాట్లాడుతూ.. జేఎన్టీయూ స్నాతకోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ జగన్ అన్న విద్యా దీవెన, వసతి దీవెన ద్వారా విద్యార్థులకు తోడ్పాటును ఇచ్చారన్నారు. ప్రతి విద్యార్థి సాంకేతికతను ఉపయోగించుకొని ముందుకెళ్లాలని సూచించారు. కరోనా ఉన్నా.. ఆన్‌లైన్ క్లాసెస్ ఉండేలా చూసాం ... విద్యపై ఎక్కడ నిర్లక్ష్యం చేయలేదని మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు.

## భారత్‌లో పరిస్థితి ఘోరం:డబ్ల్యూహెచ్ఓ

జెనీవా,ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: భారతదేశంలో పెరుగుతున్న కరోనా సెకండ్ వేవ్ ఇన్ఫెక్షన్ కేసుల పట్ల ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ఆందోళన వ్యక్తం చేసింది. వైరస్ ఎంత తీవ్రంగా ఉంటుందో సెకండ్ వేవ్ గుర్తుచేస్తున్నదని డబ్ల్యూహెచ్ఓ చీఫ్ టెడ్రోస్ అధోనం ఫెబ్రేయెస్ అన్నారు. జెనీవాలో జరిగిన వర్చువల్ బ్రీఫింగ్ సందర్భంగా ఆక్సిజన్ కొరత, దవాఖానల్లో బెడ్స్ కొరత, రెమ్‌డెసివిర్ వంటి ప్రధాన అత్యవసర ఔషధాల కొరత కారణంగా భారత్‌లో ప్రతి రోజు గడిచేకొద్దీ పరిస్థితి చేతులెత్తేస్తున్నట్లు కనిపిస్తోంది అని ఫెబ్రేన్ తెలపారు. 25 నుంచి 59 ఏండ్ల మధ్య వయస్కుల్లో ఇన్‌ఫెక్షన్ వేగంగా పెరుగుతున్నదని ట్రెడోస్ చెప్పారు. కరోనా యొక్క కొత్త వేరియంట్ మరింత వ్యాప్తి చెందే ఫలితం కావచ్చునన్నారు. ప్రపంచవ్యాప్తంగా మరింత వేగంగా టీకాలు వేయడం అవసరమని పేర్కొన్నారు. ఆగ్నేయాసియాలో ఇన్‌ఫెక్షన్ మరణాల సంఖ్యను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు, అనేక దేశాల్లో ఉన్న భారతీయ మిషన్లు అక్కడ ప్రభుత్వాలు, సంస్థలతో ఆక్సిజన్, రెమ్‌డెసివిర్ ఇంజెక్షన్‌తోపాటు ఇతర ఔషధాల కోసం చర్చలు జరుపుతున్నాయి. యూఏఈ, సింగపూర్, మరికొన్ని ఆగ్నేయాసియా దేశాల నుంచి ఆక్సిజన్‌ను సరఫం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రష్యా కూడా ఆక్సిజన్ సరఫరాకు సహాయం చేయడానికి ముందుకొచ్చింది.

**ముడి పదార్థాలపై అమెరికా మౌనం**

భారతదేశంలో వ్యాక్సిన్ల తయారీకి అవసరమైన ముడి పదార్థాలను ఈయూ, బ్రిటన్, అమెరికా దేశాలు



సరఫరా చేయడంలేదు. ముడి పదార్థాలు సరఫరా చేయడంపై మౌనందాల్చిన అమెరికా.. తమ దేశ పౌరుల ఆరోగ్య భద్రతే తమకు మొదటి ప్రాధాన్యం అని స్పష్టం చేయడం గమనార్హం.

దేశంలో ఏ సంస్థ కూడా ఇవ్వని అవకాశం మీ కోసం

SNEHA MACS Ltd.
Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
Regd. No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 20 YEARS CELEBRATIONS

స్నేహ పెన్షన్ స్కీమ్ లో
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

01 జనవరి 2021 నుండి
7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి
డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును.

సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును
మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55,000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు
చదువుకు, పెళ్ళి కోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥కే రెట్టింపు (Double)

డాక్టర్ కె. శివ భాగ్యారావు IRS, VRS
ఛైర్మెన్

ఎస్. రామకృష్ణ
మాక్స్ ప్రెసిడెంట్
9133312134

రండీ...! త్వర పడండీ...!

# దేశ అత్యున్నత శిఖరాన తెలుగు తేజం



మచిలీపట్నం ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: భారత దేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా తెలుగు తేజం, కృష్ణా జిల్లా వాసి,జస్టిస్ నూతలపాటి వెంకట రమణ గారు పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మచిలీపట్నం న్యాయవాదుల సంఘము మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మరియు పలువురు మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులు శనివారం హర్షం వ్యక్తం చేశారు. నీతి నిజాయితీకి మారుపేరుగా, సంచలనాత్మక ప్రజా ప్రయోజనాల తీర్పులతో, న్యాయవ్యవస్థలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న జస్టిస్ ఎన్వీ రమణ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గా ప్రమాణ స్వీకారం చేయడం, ప్రపంచంలో ఉన్న తెలుగువారందరికీ గర్వకారణమన్నారు.కృష్ణా జిల్లాలో వివిధ న్యాయస్థానాలు ఏర్పాటు చేసి ప్రజలకు దగ్గరగా న్యాయం అందించడంలో ఎన్.వి.రమణ చేసిన కృషి మరువలేనిదన్నారు. జిల్లా కేంద్రం మచిలీపట్నంలో ఎన్. వి రమణ పర్యటనను ఒక తీపి గుర్తుగా బార్ అసోసియేషన్ తీపి గుర్తు గా ఉంటుందని అన్నారు. ఎందరు ఎన్ని అవాంతరాలు ఏర్పాటుచేసిన, చివరకు సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ రమణ ప్రమాణ స్వీకారం చేయడంతో న్యాయం పై మరింత నమ్మకాన్ని పెంచుతున్నారు. తెలుగు భాష పట్ల మమతానురాగాల తో న్యాయవ్యవస్థలో తెలుగు రావాలి... కక్షిదారులకు తీర్పులు అర్థం కావాలని జస్టిస్ రమణ చేసిన విశేష కృషి మరువలేనిదన్నారు. లోక్ అదాలత్ లు, న్యాయ సేవాధికార సంస్థలు అభివృద్ధి చెందాలని, అతి తక్కువ ఖర్చుతో పేదవాడి ముంగిట న్యాయం ఉండాలని సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన జస్టిస్ రమణ ఆకాంక్ష భారతదేశమంతటా నెరవేరిందని బాలాజీ అన్నారు. రాబోయే రోజుల్లో భారత దేశ న్యాయవ్యవస్థలో సమగ్రమైన మార్పులు వచ్చి న్యాయం మరింత తొందరగా కక్షిదారులకు అందే విధంగా జస్టిస్ రమణ పరిపాలన ఉంటుందనడంలో సందేహం లేదని బాలాజీ అన్నారు. సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి గా జస్టిస్ ఎన్. వి. రమణ ప్రమాణ స్వీకారం ద్వారా భారతదేశమంతటా తెలుగు వారి యొక్క గౌరవ ప్రతిష్టలు పెంచిందని న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పలువురు మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు గోవాడ నిరీక్షణ రావు, వన్నెం రెడ్డి శ్రీనివాస రావు, న్యాయవాదులు తాతా గోపి, కొట్టే రఘురాం, జి ప్రభాకర్ రావు, నున్న అరవింద్,కుమారి లలిత, సీనియర్ న్యాయవాది తిక్కిశెట్టి ప్రసాదరావు, మహమ్మద్ సులేమాన్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు




## వ్యాక్సిన్ ధరల విషయంలో కేంద్రం జోక్యం చేసుకోవాలి:మాయావతి

ఢిల్లీ ఏప్రిల్ 24 ప్రజాపాలన ప్రతినిధి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల కోసం దేశంలో కరోనా వ్యాక్సిన్ ధరను విడిగా నిర్ణయించే విషయంలో భారత ప్రభుత్వం జోక్యం చేసుకోవలసిన అవసరం ఉంది. ఈ విషయంలో, ఏకీకృత జాతీయ విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నుండి బీఎస్పీ కోరింది.అలాగే, వివిధ రాష్ట్రాలలో మరియు దేశ రాజధానిలోని పెద్ద ఆసుపత్రులలో ఆక్సిజన్ కొరత దృష్ట్యా, కేంద్రం ఆక్సిజన్ యొక్క పారిశ్రామిక / వాణిజ్య వినియోగాన్ని ఆపివేసి, ఆసుపత్రులకు దాని సరఫరాను నిర్ధారించాలి. అత్యవసర మందుల సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కేంద్రం నుంచి బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షురాలు బెహన్ కుమారి మాయావతి డిమాండ్ చేశారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కెపి.సుబ్బారావు అంత్యక్రియలు



విశాఖపట్నం ఏప్రిల్ 24 ప్రజాపాలన ప్రతినిధి : ప్రొఫెసర్ కె పి సుబ్బారావు గారు తన 69వ ఏట తనకు దీర్ఘకాలంగా ఉన్న ఆస్తమా వ్యాధికి విశాఖపట్నం లోని ప్రభుత్వ చెస్ట్ హాస్పిటల్ లో వైద్యం పొందుతున్న క్రమంలో 23.04.2021 దాదాపు రాత్రి 10.30 గంటల సమయంలో తుది శ్వాస విడిచారు. మొదటి డోసుతో తేరుకొని నిన్న సాయంత్రం కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా మాట్లాడిన సుబ్బారావు గారు రెండవ డోసు వైద్యం నడుస్తున్న క్రమంలో అకస్మాత్తుగా మరణించి, ఆయనను అభిమానించే ప్రజలని, విప్లవ, దళిత,పౌర, ప్రజాస్వామిక ఉద్యమ అభిమానులను దుఃఖ సాగరంలో ముంచారు. చెస్ట్ హాస్పిటల్ వద్ద విశాఖ దళిత సంఘాల ఐక్య వేదిక కో కన్వీనర్ కొత్తపల్లి వెంకట రమణ నివాళి అర్పించారు. తదనంతరం మాష్టారు గారి ఇంటి వద్ద స్థానిక ప్రజలు శ్రద్ధాంజలి ఘటించారు. శ్మశానవాటికలో సి పి ఐ యం. యల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి కొండయ్య, ఐ యఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం. వెంకటేశ్వర్లు, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు యస్. వెంకట లక్ష్మి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా



కార్యదర్శి కె నిర్మల, ఉపాధ్యక్షుడు ఏడు కొండలు, సి యం యస్ వెంకట లక్ష్మి, భీంసేన చిన్నారావు, ఐ ఏ పి యల్ నాయకులు, న్యాయవాది చలం, సి యఫ్ టి యు ఐ నాయకులు బాల, ఏ ఐ యఫ్ టి యు నాయకులు గణేష్ పాండా, ఏ యు ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ అధ్యాపక సిబ్బంది పాల్గొని నివాళి అర్పించారు. అరుణోదయ కళాకారులు ఆలపించిన అరునారుణ బాటలో ఒరిగినట్టి ఓ అమర వీరులారా అనే విప్లవ గేయం హాజరైన వారినందరిని ఉద్వేగానికి గురి చేసింది. వారి మరణవార్త తెలిసి హాజరు కాలేని అనేకమంది సుబ్బారావు గారి బంధువులకు, నిర్వాకులకు తమ సందేశాలు పంపించారు. అలా పంపిన వారిలో మాజీ వైస్ ఛానసలర్లు ప్రొఫెసర్ కె వి రమణ గారు, ప్రొఫెసర్ కె యస్ చలం, జన చైతన్య మండలి పావని ప్రసాద్, ఐ యఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు పి ప్రసాద్, సి పి ఐ (యం .యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి వై సాంబశివరావు వున్నారు. సుబ్బారావు గారి ఆశయాలు, లక్ష్యాల కోసం అంకితం కావడమే నిజమైన నివాళి అని అందరూ ప్రకటించారు.


## అమరావతికి అప్పులు ఇవ్వం :తేల్చి చెప్పిన బ్యాంకర్లు

విజయవాడ, ఏప్రిల్ 24, :ఏపీ రాజకీయాల గురించి బ్యాంకులకు కూడా పూర్తి అవగాహన వచ్చేసినట్లుగా ఉంది. అందుకే ఏపీ రాజధాని ఏది అంటే అవి కూడా తడుముకోకుండా ఒక్కటే సమాధానం చెబుతున్నాయి. అమరావతి మాత్రం కాదు అన్నదే ఆ సమాధానం. అందుకే అమరావతిలో సర్కార్ నిర్మాణాలు చేపడతామంటే కూడా ఒక్క పైసా కూడా బ్యాంకుల నుంచి అప్పు పుట్టే పరిస్థితి లేదుట. ఇపుడున్న పొలిటికల్ సినేరియాలో ఎందుకు అప్పులు ఇవ్వాలి, ఇస్తే మాత్రం రాజధాని కాని రాజధాని అమరావతి నుంచి ఎలా వసూల్ అవుతాయి అన్న బోలేడు సందేహాలు కూడా బ్యాంకర్లకు పుడుతున్నాయట.తాజాగా జగన్ ప్రభుత్వం అమరావతిలో పెండింగులో ఉన్న కొన్ని నిర్మాణాలను పూర్తి చేయాలని నిర్ణయించింది. అమరావతి రీజనల్ డెవలప్మెంట్ అధారిటీ ఈ నిర్మాణాలకు ఏకంగా రెండు వేల కోట్లు పైదాకా ఖర్చు అవుతుందని లెక్క వేసింది. దాంతో బ్యాంకుల నుంచి రుణాలు తెచ్చి వాటిని పూర్తి చేయాలని జగన్ సర్కార్ భావించింది. ఈ మేరకు ఏఎంఆర్డీఏ రుణం కోసం బ్యాంకుల తలుపును తట్టింది. అయితే దీనికి బ్యాంకుల నుంచి షాకింగ్ ఆన్సర్ వచ్చినట్లుగా చెబుతున్నారు. తాము గతంలో మంజూరు చేసిన మూడు వేల కోట్ల రూపయాల రుణం సంగతి ముందు తేల్చాలని బ్యాంకులు కోరినట్లుగా ప్రచారంలో ఉంది. ఆ నిర్మాణాలను పూర్తి చేశామన్న నివేదికలు ఇస్తేనే కొత్త రుణం గురించి మాట్లాడాలని చెప్పారని టాక్. అంటే అప్పు లేదని చెప్పకుండా ఇలా జవాబు చెప్పారని అంటున్నారు.ఉంటే సాధారణంగా బ్యాంకులు ఎవరికైనా రుణాలు ఇస్తాయి. అది కూడా ప్రభుత్వం తలపెట్టే అభివృద్ధి కార్యక్రమాలకు రుణం ఇవ్వడానికి సదా ముందుంటాయి. కానీ అమరావతి విషయంలో జగన్ సర్కార్ ఆలోచనలు వేరుగా ఉండడంతోనే బ్యాంకర్లు వెనకంజ వేశారు అంటున్నారు. కొత్తగా రుణం ఇచ్చినా కూడా ఉపయోగం లేదన్న భావనతోనే ఇలా చేశారు అంటున్నారు. అమరావతి రాజధానిగా ఇకపైన ఉండబోదు అన్న నిర్ధారణకు వచ్చాకే ఇలా మోకాలడ్డారా అన్న చర్చ కూడా వస్తోంది.స్థానిక ఎన్నికలు ఏపీలో పూర్తి అయ్యాయి. కడప జిల్లాలో ఒక ఉప ఎన్నిక తప్ప మరే ఎన్నికలు దగ్గరలో లేవు. దాంతో జగన్ సర్కార్ విశాఖ వైపు వేగంగా అడుగులు వేస్తోంది. దాని కోసం ముహూర్తాలు కూడా పెట్టుకున్నారని టాక్. మరి దాటేస్తున్న అమరావతి రాజధానికి బ్యాంకులు రుణాలు ఇచ్చి అవి వసూల్ కాక నానా అవస్థలు పడడం ఎందుకు అన్న ముందు చూపుతోనే ఇలా వ్యవహరించాయి అన్న మాట అయితే ఉంది. ఏది ఏమైనా అమరావతి కథలు ఇపుడు అందరికీ తెలిసిపోవడమే అతి పెద్ద విషాదం.

# సంగం పాపంలో ఎవరు...?

గుంటూరు, ఏప్రిల్ 24, :తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు గతంలో తాను తీసుకున్న నిర్ణయాలు ఇప్పుడు ఆయనకు శాపంగా పరిణమించాయి. ఆయన జగన్ పై విమర్శలు చేసినా నాలుగు వేళ్లు చంద్రబాబువైపే చూపేలా ఉన్నాయి. నిజానికి సహకార వ్యవస్థను నిర్వీర్యం చేసింది చంద్రబాబు. తనకు తాను సీఈవోగా ప్రకటించుకున్న చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా ఉన్న ప్పటి నుంచే కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. చక్కెర ఫ్యాక్టరీలు, డెయిరీలు మూతపడ్డాయి.ప్రయివేటీకరణతోనే అభివృద్ధి అన్న నినాదంతోనే చంద్రబాబు గతంలో పనిచేశారు. ఇక డెయిరీల విషయానికి వస్తే చంద్రబాబు తన సొంత సంస్థ హెరిటేజ్ కోసం అనేక డెయిరీలను ముంచేశారన్న ఆరోపణలున్నాయి. చిత్తూరు, ఒంగోలు ఇలా ఒక్కటేమిటి హెరిటేజ్ దెబ్బకు అనేక డెయిరీలు ఆర్థికంగా ఒడిదుడుకులు ఎదుర్కొన్నాయి. చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలతో డెయిరీలు మూతపడిన ఘటనలు కూడా ఉన్నాయి.ఇక సంగం డెయిరీ విషయానికొస్తే తొలినుంచి దూళిపాళ్ల నరేంద్ర కుటుంబం ఛైర్మన్ గా ఉంటుంది. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా సంగం డెయిరీని దెబ్బతీయాలని చంద్రబాబు చూశారన్న విమర్శలున్నాయి. సంగం డెయిరీ పాలకవర్గం నుంచి తప్పుకోవాలని చంద్రబాబు ధూళిపాళ్ల నరేంద్ర పై వత్తిడి తెచ్చారంటారు. అయితే తమ కుటుంబానికి వారసత్వంగా వస్తున్న సంగం డెయిరీ ఛైర్మన్ పదవిని వదులుకోవడానికి నరేంద్ర సిద్ధపడలేదు.అందుకనే చంద్రబాబు ధూళిపాళ్ల నరేంద్ర కు మంత్రివర్గంలోనూ చోటు కల్పించలేదంటారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నరేంద్రకు ప్రభుత్వంలో ఏ పదవి దక్కకపోవడానికి సంగం డెయిరీయే కారణమన్నది పార్టీలో ప్రతి ఒక్కరికీ తెలుసు. కానీ డెయిరీ పై ఉన్న మక్కువ కారణంగా నరేంద్ర చంద్రబాబు డెయిరీ ఛై?ర్మన్ పదవి నుంచి తప్పుకోలేదంటారు. ఇప్పుడ చంద్రబాబు జగన్ ను సహకారవ్యవస్థ నిర్వీర్యం చేస్తున్నారని, అమూల్ ను తెచ్చి రాష్ట్ర డెయిరీలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శలు చేసినా పెద్దగా ప్రజలు పట్టించుకోరు. ఆయన విధానాలే ఆయన విమర్శలకు చెక్ పెడుతున్నాయీ డీపీ మూలాలపైనే గురిఎన్ని విమర్శలొచ్చినా జగన్ తగ్గడం లేదు. టీడీపీ నేతల వరస అరెస్ట్ లతో బెంబె?లెత్తిస్తున్నారు. జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టిన తర్వాత వరసగా టీడీపీ నేతలను అరెస్ట్ చేస్తుండటం ఏపీలో చర్చనీయాంశంగా మారింది. సీనియర్ నేతలనే వైసీపీ ప్రభుత్వం టార్గెట్ చేసిందన్న విమర్శలు టీడీపీ నేతలు చేస్తున్నారు. ప్రధానంగా తెలుగుదేశం పార్టీ వాయిస్ ను బలంగా విన్పించే వారినే అరెస్ట్ చేస్తున్నారు. తాజాగా ధూళిపాళ్ల నరేంద్ర అరెస్ట్ తో మరోసారి చర్చనీయాంశంగా మారింది.జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ నేతల ఆర్థిక మూలాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని టీడీపీ నేతలు చెబుతున్నారు. గీతం యూనివర్సిటీ అక్రమంగా ఆక్రమించుకున్న స్థలాన్ని జగన్ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అలాగే వెలగపూడి రామకృష్ణ ఆక్రమించిన ప్రభుత్వ భూమిని కూడా స్వాధీనం చేసుకుంది. శుక్ర, శనివారాలు వస్తున్నాయంటే టీడీపీ నేతలు బెదిరిపోయేలా జగన్ ప్రభుత్వం చర్యలుంటున్నాయని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.తొలుత ఈఎస్ఐ స్కాంలో అచ్చెన్నాయుడును అరెస్ట్ చేశారు. ఆ తర్వాత కొల్లు రవీంద్రను ఒక హత్య కేసులో నిందితుడిగా పేర్కొంటూ అరెస్ట్ చేశారు. వీరిద్దరూ జైలు జీవితం గడిపి తర్వాత బెయిల్ పై బయటకు వచ్చారు. వీరిద్దరూ తెలుగుదేశం పార్టీ వాయిస్ ను బలంగా విన్పించే వారే. ఇక మరో సీనియర్ నేత దేవినేని ఉమపై సీఐడీ కేసు నమోదయింది. ఆయనకు జగన్ ను విమర్శించిన కేసులో సీఐడీ పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ నెల 29వ తేదీన ఆయన విచారణకు హాజరుకావాల్సి ఉంది.ఇక తాజాగా ధూళిపాళ్ల నరేంద్ర ను నేడు అరెస్ట్ చేశారు. ఆయన గత కొంత కాలంగా రాజధాని అమరావతి భూములు, విశాఖ భూములపై ఆరోపణలు చేస్తున్నారు. దీనిని జగన్ ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందని చెబుతున్నారు. సంగం డెయిరీలో జరిగిన అవకతవకలపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈయన సంగం డెయిరీ ఛైర్మన్ గా ఉన్నారు. మొత్తం మీద జగన్ ప్రభుత్వం టీడీపీ నేతలను వరసగా అరెస్ట్ లు చేస్తుండటం రాజకీయంగా ఏపీలో హీట్ ను రేపుతుంది.

# పుట్టా...ఇక దూరమే..!



కడప, ఏప్రిల్ 24, :పుట్టా సుధాకర్ యాదవ్. టీడీపీలో కీలక నాయకుడిగా అతితక్కువ సమయంలోనే ఎదిగిన నేత. పార్టీలో మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు, సెకండ్ రేంజ్ నేతగా ఉన్న యనమల రామకృష్ణుడుకు స్వయంగా వియ్యంకుడు అయిన.. పుట్టా.. ఇప్పటికి రెండు ఎన్నికల్లో పోటీ చేసి.. మైదుకూరు నుంచి ఓడిపోయారు. అయినప్పటికీ.. ఆయన రాజకీయ హవా ఏమాత్రం తగ్గలేదు. గతంలో టీటీడీ ఛైర్మన్‌గా వ్యవహరించారు కూడా. ఇక, వైసీపీ సర్కారుకు మైదుకూరులో చుక్కలు చూపించారు. ఇటీవల జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో మైదుకూరు మునిసిపాలిటీలో.. టీడీపీని గెలుపు గుర్రం వరకు తీసుకువెళ్లారు.వాస్తవానికి రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ ఘోరంగా ఓడిపోయినా.. కీలక నేతలు ఎవరూ కూడా పార్టీని పట్టించుకున్నా.. పట్టించుకోకపోయినా.. రెండే రెండు జిల్లాల్లో పార్టీ దూకుడుగాముందుకు సాగింది. వాటిలో అనంతపురం తాడిపత్రి మునిసిపాలిటీ ఒకటి కాగా, మైదుకూరు రెండోది. తాడిపత్రి మునిసిపాలిటీని జేసీ వర్గం తన ఖాతాలో వేసుకుంది. అయితే.. మైదుకూరు విషయంలో మాత్రం ఆది నుంచి మంచి పట్టుతో ఉన్న పుట్టా సుధాకర్ యాదవ్ ఇక్కడ గెలిచిన కౌన్సిలర్లను.. సైతం.. దూరంగా తీసుకువెళ్లి.. క్యాంపులు పెట్టి.. మునిసిపాలిటినీ దక్కించుకునేందుకు ప్రయత్నించారు. దీనికి గాను భారీ ఎత్తున ఖర్చు కూడా చేశారని ప్రచారం జరిగింది.అయితే.. చివరి నిముషంలో మాత్రం పుట్టా సుధాకర్ యాదవ్ చేతులు ఎత్తేశారు. ఇక్కడ ఎక్స్ అఫీషియో.. ఓట్లు సహా సీపీఎం అభ్యర్థిని ఆయన కాపాడుకోలేకపోయారు. దీంతో వైసీపీ ఇక్కడ పాగా వేసింది. దీంతో అప్పటి నుంచి పుట్టా సుధాకర్ యాదవ్ ఎక్కడా అడ్రస్ లేకుండా పోయారనే వాదన వినిపిస్తోంది. ఇటీవల తిరుపతి ఎన్నికల ప్రచారంలో కనిపిస్తారని.. చంద్రబాబు సైతం ఆయనకు ఆహ్వానం పంపారని ప్రచారం జరిగింది. కానీ, ఆయన జాడ తిరుపతిలో కనిపించలేదు.తిరుపతిలో యాదవ వర్గం ఓట్లు ఎక్కువుగా ఉండడంతో బాబు యనమల, పుట్టా సుధాకర్ యాదవ్‌ను వెళ్లి ప్రచార బాధ్యతలు చూడమని చెప్పారు. యనమల తిరుపతిలో మకాం వేసి.. టీడీపీ శ్రేణులను ముందుకు నడిపిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన వియ్యంకుడిగా.. పుట్టా సుధాకర్ యాదవ్ కూడా వస్తారని .. అనుకున్నారు. కానీ, పుట్టా ఎక్కడా కనిపించలేదు. దీనిని బట్టి వచ్చే ఎన్నికల వరకు ఇక, ఆయన జాడ కనిపించకపోవచ్చనే ప్రచారం మైదుకూరులో సాగుతుండడం గమనార్హం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## స్వచ్ఛంద సేవా సంస్థలు, అన్ని వర్గాలకు చెందిన ఆపన్నులను ఆదుకోవాలి

**:ఎమ్మెల్సీ పోతుల సునీత**




చీరాల (ఒంగోలు), ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: స్వచ్ఛంద సేవా సంస్థలు అన్ని వర్గాలకు చెందిన ఆపన్నులను ఆదుకోవాలని ఎమ్మెల్సీ పోతుల సునీత చెప్పారు. వేటపాలెం మండలం ఆమోదగిరి పట్నంలో కొత్తగా ఏర్పాటైన శ్రీ జ్యోతిర్మయి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ని సునీత శుక్రవారం రాత్రి ప్రారంభించారు. ప్రభుత్వం అన్ని పనులు చేయలేదని, ఈ పరిస్థితుల్లో స్వచ్ఛంద సేవా సంస్థలే తమకు వీలైనంత రీతిలో ప్రజలను ఆదుకోవాలని ఎమ్మెల్సీ పోతుల సునీత ఉద్బోధించారు. ఈ సంస్థకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్సీ సునీత హామీయిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్య వైశ్య ప్రముఖుడు పోతుల సురేష్, మాజీ మండల అధ్యక్షురాలు బండ్ల తిరుమల దేవీ , మాజీ కౌన్సిలర్ మల్లెల బుల్లిబాబు , శాంతి నికేతన్ సంఘ అధ్యక్షురాలు జి.సుశీల , ఏపీ ఆర్టీఐ సొసైటీ ఉపాధ్యక్షులు నాసిక శివాజీ, సంస్థ అధ్యక్షులు జి. బెంజిమెన్, కార్యదర్శి డి. ప్రకాష్ మరియు కార్యకర్తలు, అభిమానులు, సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కరోనా వ్యాక్సిన్ తీసుకున్న బెల్లంకొండ ఎస్ఐ.రాజశేఖర్



బెల్లంకొండ ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని చంద్రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం నాడు రెండవ వ్యాక్సిన్ వేయించుకోవడం జరిగిందనే స్థానిక ఎస్ఐ. కె రాజశేఖర్ తెలిపారు మండలంలోని ప్రజలందరూ ఎలాంటి భయ బ్రాంతులకు గురి కాకుండా కోవిడ్ వ్యాక్సిన్ తీసుకోవాలని కోరారు కోవిడ్ వ్యాక్సిన్ వల్ల ఎలాంటి హాని ఉండదని తెలిపారు అదేవిధంగా కరోనా కేసులు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో బెల్లంకొండ మండలంలోని అన్ని గ్రామాల్లో ఎలాంటి నాటకాల ప్రదర్శనలు తిరునాళ్ల ఊరేగింపులకు పర్మిషన్ ఇవ్వడం లేదని అలాంటి వారు తమకు సంప్రదించకుండా ఊరేగింపులు గాని ప్రదర్శనలు గాని నిర్వహిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించి శానిటైజర్ కలిగి ఉండలని మాస్క్ లేకుండా బయటికి వస్తే అలాంటి వారి మీద అపరాధ రుసుం విధిస్తామని హెచ్చరించారు

## మున్సిపల్ కమీషనర్ కు ధర్నా నోటీసు అందచేసిన యుటిఎఫ్ నాయకులు



చీరాల (ఒంగోలు),ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ,దీర్ఘకాలికంగా చేసిన పోరాటాల ఫలితంగా, మున్సిపల్ ఉపాధ్యాయులకు మరియు మున్సిపల్ ఉద్యోగులకు, పిఎఫ్ ఖాతాలను ట్రెజరీల ద్వారా ప్రారంభించుటకు, రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. అయితే పలు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ , ఇప్పటికీ పిఎఫ్ ఎకౌంట్ల ప్రారంభానకు నోచుకోలేదు. యు టి ఎఫ్ నాయకత్వం మరియు పిడిఎఫ్ ఎమ్మెల్సీల వరుస ప్రాతినిధ్యాలు చేసినపుడు, మున్సిపల్ ఉపాధ్యాయుల ఖాతాలలో ఉన్న సొమ్ము వివరాలు రానందున పిఎఫ్ అక్కౌంట్లు ప్రారంభించలేక పోతున్నామని తెలుపుతున్నారు. అధికారుల అలసత్వం వల్ల మున్సిపల్ ఉపాధ్యాయులకు, మరియు మున్సిపల్ ఉద్యోగులకు పీఎఫ్ ఎకౌంట్ ప్రారంభమయ్యేలా సూచనలు లేవు. కావున పీఎఫ్ సొమ్ము వివరాలను, 25వ తేదీ లోపు సి.డి.ఎం.ఎ., కార్యాలయానికి పంపాలని, లేనిపక్షంలో 26వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించాలని, యుటిఎఫ్ రాష్ట్ర నాయకత్వం పిలువునిచ్చింది.రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సీ కమిషన్ రిపోర్టు వెంటనే విడుదల చేయాలి, జాప్యం లేకుండా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలి, 55% ఫిట్మెంట్ తో 01.07.2018 నుండి ఆర్థిక లాభం చేకూర్చే విధంగా పీఆర్సీ అమలు చేయాలి, మొదలైన డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా, దశలవారీగా పోరాటం చేపట్టాలని, యుటిఎఫ్ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించిందన్నారు.నిరసన కార్యక్రమాల్లో భాగంగా 22న స్థానిక ఎండిఓ కార్యాలయం, చీరాల వద్ద ధర్నా చేపట్టామని, అనంతరం మండల అభివృద్ధి అధికారికి వినతి పత్రాన్ని అందజేశామన్నారు. 30.04.2021న అన్ని జిల్లా కేంద్రాల్లో, 10.05.2021న రాష్ట్ర స్థాయిలో ధర్నాలు నిర్వహిస్తామన్నారు. దీనిలో భాగంగా యుటిఎఫ్ చీరాల పట్టణ నాయకులు చీరాల మున్సిపల్ కమీషనర్ కి ధర్నా నోటీసు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శులు షేక్ జానీబాషా, జి సూరిబాబు, పట్టణ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ రాజేష్ ,ఎస్వి సుబ్బారెడ్డి, ఎయిడెడ్ కన్వీనర్ కుర్రా శ్రీనివాస రావు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్ర రామారావు, పట్టణ శాఖ కోశాధికారి సిహెచ్ వెలుగొండ రెడ్డి, ఎం సీతారామిరెడ్డి, డి.శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ రమణ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేస్తుండటం తెలుగువారందరికీ గర్వకారణం

**– పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు**

**– ఆంధ్రుడు జస్టిస్ రమణ నియామకం పట్ల పట్టభద్రుల సంఘం హర్షం**




చీరాల (ఒంగోలు), ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: సామాన్య రైతు బిడ్డ గా, ప్రపంచం లోని తెలుగు వారు గర్వించే స్థాయిలో తెలుగు వాడిగా జస్టిస్ రమణ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేస్తుండటం తెలుగువారందరికీ గర్వకారణం అని ,పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు అన్నారు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, బాధ్యతలు స్వీకరిస్తున్న జస్టిస్ నూతలపాటి వెంకటరమణకి, పట్టభద్రుల సంఘం తరఫున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.సంఘ అధ్యక్షులు. ప్రత్తి వెంకట సుబ్బారావు అధ్యక్షత న జరిగిన, పట్టభద్రుల సంఘంసమావేశంలో పలువురు మాట్లాడుతూ,ఆంధ్రుడు జస్టిస్ రమణ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేస్తుండటం తెలుగువారందరికీ గర్వకారణం అని ,పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, ఇతర సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి గోలి బాల ప్రసాద మూర్తి లు కూడా, జస్టిస్ రమణ విద్యార్థిగా ఉన్న ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు, అయినందుకు గర్వకారణంగా ఉందని, సంఘ సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. లా పూర్వ విద్యార్థులు యూనివర్సిటీలో నిర్మించ తలపెట్టిన న్యాయ విభాగ లైబ్రరీ, అదేవిధంగా యూనివర్సిటీ అభివృద్ధికి సహకారం అందుతుంది అని, భవనాలు నిర్మాణం వేగం పుంజుకుంటాయన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.ఆంధ్రుల ఖ్యాతిని, భారత లౌకికవాదంకు మంచి ప్రాధాన్యత యిచ్చి, భారత ప్రధాన న్యాయమూర్తిగా పదవికి మరింత వన్నె చేకూరుస్తారన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు .సమావేశంలో పట్టభద్రుల సంఘ పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

## కరోనా సెకండ్ వేవ్ లో టెన్త్,ఇంటర్ పరీక్షలు రద్దు చేసి విద్యార్థులను పాస్ చేయాలి

**నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం**




చిలకలూరిపేట, ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా సెకండ్ వేవ్ వలన మృత్యువాత పడుతున్న వారి సంఖ్య ఆంధ్రప్రదేశ్ లో పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రాణాలు పోకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తక్షణమే స్పందించాలని పదోతరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం, ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు పూర్తిగా రద్దు చేయాలని, మొత్తం విద్యార్థులను పాస్ చేయాలని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం శనివారం నాడు(24.04.2021)లేఖను రాశారు. సీఎం కు స్పీడ్ పోస్ట్ ద్వారా మెయిల్ ద్వారా లేఖను పోస్ట్ చేసారు.ఉపాధ్యాయులు కరోనా భారిన పడితే క్యాజువల్ లీవ్ క్రింద పరిగణించడం సరికాదని కరోనా వచ్చిన వారికి ప్రత్యేక సెలవులు15 రోజులు ఇవ్వాలని రావు సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు.కరోనా వ్యాక్సిన్ 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. అయితే ఇంటింటికీ వెళ్లి వాక్సినేషన్ చేయడానికి సన్నాహాలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వాక్సిన్ ఉచిత పంపిణీపై ఆపోహలొద్దు:బిజెపి పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టి




నరసరావుపేట, ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి:వాక్సిన్ ఉచిత పంపిణీ పై అపోహలు వద్దని నరసరావుపేట భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రంగిశెట్టి రామకృష్ణ అన్నారు. శనివారం మల్లమ్మ సెంటర్లో ని భారతీయ జనతాపార్టీ పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో ఉచిత వాక్సిన్ పంపిణీపై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ నేడు భారతీయులందరికి ఉచితంగా వాక్సిన్ పంపిణీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నదని,కానీ అవగాహనారాహిత్యం తో కొందరు వాక్సిన్లకు డబ్బులు చెల్లించాలనే ప్రచారం సాగిస్తున్నారని ఇది అవాస్తవమని అన్నారు. కేంద్రమే వాక్సిన్ కంపెనీల వద్ద కొనుగోలు చేసి ప్రజలకు ఉచితంగా నే అంది%శీ%చాలనే సంకల్పంతో వున్నదని , కరోనా రెండవ దశ విజృ%శీ%బిస్తున్న ఈ విపత్కర పరిస్థితుల్లో దేశ ప్రజలకు పౌష్టికాహారం అందించాలన్న మన ప్రధాని నరేంద్రమోదీ సంకల్పం మేరకు రాబోవు మే,జూన్ రెండునెలలు కూడా 80 కోట్ల మంది లబ్దిదారులకు 'గరీబ్ కళ్యాణ్ ఆహార పధకం' క్రింద ఉచితం గా ఆహార ధాన్యాలు పంపిణీ చేయాలని నిర్ణయించారని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో మన ముఖ్యమంత్రి జగన్ పదవతరగతి, ఇంటర్ పరీక్షలు నిర్వహించాలన్న అనాలోచిత నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు.పరీక్షలు నిర్వహించి విద్యార్థుల ఆరోగ్యాన్ని వారి భవిష్యత్తు ను కరోనా రక్కసి కి బలిచేయవద్దని,సత్వరమే 10 వ తరగతి ఇంటర్ పరీక్షల రద్దుపై ఒక ప్రకటన విడుదల చేసి వారి తల్లిదండ్రులు ఆందోళనలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షుడు చిలకల రత్తయ్య, కార్యదర్శి శిఖినం అనిల్ ప్రభుదాస్, పేర్ల శివరామకృష్ణ, సత్తెనపల్లి శ్రీనివాస్ మరియు పట్టణ ప్రధాన కార్యదర్శి తాడువాయి సతీష్ పాల్గొన్నారు.

## ఆయుర్వేదంపై అవగాహన కార్యక్రమం



సత్తెనపల్లి, ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: బీర వల్లి పాయ గ్రామంలో సంవాద్ కార్యక్రమంలో భాగంగా గణపవరం ఆయుష్ డా వి బాలకృష్ణ ఆయుర్వేద వైద్య శిబిరం మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు 250మందికి ఆయుర్వేదం మందులు పంపిణీ చేయడం జరిగినది ఈ ఈ కార్యక్రమం లో లో బీర వల్లి పాయ సర్పంచ్ వసుపులేటి సాంబశివరావు ఉప సర్పంచ్ వెంకటస్వామి ఈ వైద్య సిబ్బంది %ంని%జీలాని పాల్గొన్నారు.






## జర్నలిస్టుల కోసం 25 బెడ్ల వార్డు కేటాయింపు:కలెక్టరు ఏ.యండి.ఇంతియాజ్



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నిమ్రా ఆసుపత్రిలో కరోనా బారిన పడిన జర్నలిస్టుల కోసం 25 బెడ్ల వార్డు కేటాయింపు . ఆసుపత్రి నోడల్ అధికారి మరియు పశుసంవర్ధక శాఖ జెడి డా . విద్యాసాగర్ ను సంప్రదించి జర్నలిస్టులు నిమ్రా ఆసుపత్రిలో కరోనా సేవలు పొందవచ్చు . కరోనా వైద్య సేవలు అందించే 26 ఆసుపత్రులలో నిమ్రా ఆసుపత్రి ఒకటి . కలెక్టరు ఏ.యండి . ఇంతియాజ్ .. జిల్లాలో జర్నలిస్టులకు ప్రత్యేకంగా నిమ్రా హాస్పటల్ లో 25 బెడ్ల వార్డును కేటాయించామని జిల్లా కలెక్టరు ఏ.యండి . ఇంతియాజ్ అన్నారు . కలెక్టరు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం హాస్పటల్ ప్రిపేర్డ్ నెస్ పై అధి కారులతో కలెక్టరు సమీక్షించారు . ఈసందర్భంగా జిల్లా కలెక్టరు ఇంతియాజ్ మాట్లాడుతూ జిల్లాలో కరోనాబారిన పడినవారికి సత్వర వైద్య సేవలు అందేవిధంగా 26 ఆసుపత్రులను గుర్తించి వైద్య సేవలు అందిస్తున్నామని కలెక్టరు అన్నారు . ఇబ్రహీంపట్నం లోని నిమ్రా మెడికల్ ఇనిస్టిట్యూట్ అండ్ రీసెర్చ్ హాస్పటల్ లో జర్నలిస్టులకు ప్రత్యేకంగా 25 బెడ్లతో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశామని కలెక్టరు అన్నారు . కరోనాబారిన పడి వైద్య సేవలు అవసరమైన జర్నలిస్టులు ఈఆసుపత్రిలో వైద్య సేవలు పొందవచ్చునని కలెక్టరు అన్నారు . ఈ ఆసుపత్రికి నోడల్ అధికారిగా జాయింట్ డైరెక్టరు పశుసంవర్ధక శాఖ , కృష్ణాజిల్లా డా . విద్యాసాగర్ వారిని నియమించామని వీరిని సంప్రదించి ఆసుపత్రిలో అడ్మిషన్ పొందవచ్చునని కలెక్టరు అన్నారు . జర్నలిస్టుల అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు నిమ్రా ఆసుపత్రిలో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశామని కలెక్టరు ఏ.యండి . ఇంతియాజ్ అన్నారు

# ప్రజాపాలన

## సంపాదకీయం

ఆదివారం 25, ఏప్రిల్ 2021

# ప్రాణదాతల గొంతు నులిమేస్తారా ?

మోడీ గారి స్వంత నియోజకవర్గమైన వారణాసి లోని ఎపెక్స్, మేక్స్వెల్, హెరిటేజ్ వంటి కార్పొరేట్ ఆసుపత్రులు కరోనా రోగులను చేర్చుకోవడానికి, కనీసం టెస్టులు చేయడానికి కూడా నిరాకరించాయని నేషనల్ హెరాల్డ్ పత్రిక ఏప్రిల్ 17వ తేదీన వార్త ప్రచురించింది. కార్పొరేట్ సంస్థలు ఎలా ఉంటాయో అనడానికి ఇవన్నీ కొన్ని ఉదాహరణలు మాత్రమే. అదే సందర్భంలో నేడు ప్రజల ప్రజల ప్రాణాలకు రక్షగా నిలుస్తున్నది ప్రభుత్వ ఆసపత్రులే అన్నది కూడా ప్రజలు నిస్సందేహంగా గమనించారు. సంక్షోభాల కాలంలో ప్రజలకు అండగా నిలుస్తున్నవి ప్రభుత్వ రంగ సంస్థలే. కార్పొరేట్ రంగ నిర్వాకం గమనించే నేడు ప్రపంచంలోని అనేక దేశాలు ప్రభుత్వ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. కొన్ని ప్రవేటు సంస్థలను సైతం జాతీయం చేస్తున్నాయి. అయితే అదేం విచిత్రమో కానీ మోడీ ప్రభుత్వం మాత్రం కనీస విచక్షణ కూడా చూపడంలేదు. కష్ట కాలంలోనే ఎవరిదైనా అసలు నైజం బయపడుతుందంటారు. కరోనా విజృంభిస్తున్న వేళ నేడు దేశంలో ఇదే జరుగుతోంది. ఇటీవల కేంద్ర ఆరోగ్య శాఖ కేంద్ర మంత్రులందరికీ తమతమ పరిధి లోని ప్రభుత్వ రంగ సంస్థల న్నింటిలో కోవిడ్ పేషంట్లకు వైద్యం అందించేలా ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల ఆసుప త్రులలో ప్రత్యేక బ్లాకులు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. దేశంలో 19 కేంద్రాలలో ప్రత్యేక ఆసుపత్రులను ఆక్సిజన్, వెంటిలేటర్లు వంటి అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ ఆధ్వర్యం లోని రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డి.ఆర్. డి.ఒ) ప్రకటించింది. దీనికనుగుణంగా దేశ రాజధాని ఢిల్లీ, హర్యానా వంటి రాష్ట్రాలలో అప్పుడే కొన్ని 500 పడకల ఆసుపత్రులు వాడుక లోనికి కూడా వచ్చాయి. భారతీయ రైల్వేకి సంబం ధించిన రైలు బోగీలను అత్య వసర వినియోగానికి అవసరమైన అన్ని వసతులతో కూడిన ఆసుపత్రి గదులుగా మార్చింది. నేడు దేశం తీవ్రమైన ఆక్సిజన్ కొరతను ఎదుర్కొంటోంది. దీనిని అధిగమించడానికి, దేశానికి వెన్నుదన్నుగా నిలవడానికి తెలుగు ప్రజలందరూ గర్వపడేలా మరో ప్రభుత్వ రంగ పరిశ్రమ నడుం బిగించింది. అదే మన ఆత్మగౌరవ ప్రతీక అయిన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్. గత వారం దేశంలోని వివిధ రాష్ట్రాలకు వైజాగ్ స్టీల్ 400 టన్నుల ద్రవ ఆక్సిజన్ ను సరఫరా చేసింది. అత్యధిక కేసులు నమోదవుతున్న మహారాష్ట్ర ప్రజల ప్రాణ రక్షణ కోసం మరో 100 టన్నుల ఆక్సిజన్ ను ప్రత్యేక రైలులో ముంబాయి పంపుతోంది. అవసరాన్ని బట్టి ఎంత ఆక్సిజన్ అయినా సరఫరా చేయడానికి స్టీల్ ప్లాంట్ సిద్ధంగా ఉందని సంస్థ అధికారులు ప్రకటించారు. గత సంవత్సరం కూడా స్టీల్ ప్లాంట్ 8,842 టన్నుల ద్రవ ఆక్సిజన్ ను దేశానికి అందించడం ద్వారా ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలిచి, తాము కేవలం ఉక్కును తయారు చేయడమే కాదు, ప్రజల ప్రాణాలకు సైతం ఉక్కు కవచంలా నిలుస్తామని సగర్వంగా చాటిచెప్పింది. దేశం ఎదుర్కొంటున్న ఈ విపత్కర పరిస్థితులలో సాధారణ పౌరులు ఒక ప్రశ్న తప్పకుండా వేసుకోవాలి. అదేమిటంటే మన దేశంలో అనేక బలమైన ప్రవేటు రంగ పరిశ్రమలుండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం ప్రత్యేక ఏర్పాట్లకై ప్రభుత్వ రంగ పరిశ్రమలనే ఎందుకు ఆదేశించింది? ఎందుకు వీటి మీదే ఆధారపడింది? గత సంవత్సరం కోవిడ్ మొదటి దశ కాలంలో ప్రపంచంలోనే అత్యధిక లాభాలనార్జించిన అంబానీ, అదానీ లాంటి దిగ్గజ సంస్థలను ఎందుకు అడగలేకపోయింది? వీటికి సమాధానం కూడా స్పష్టమే. ఎందుకంటే ప్రభుత్వ రంగం సామాజిక స్పృహతో పనిచేస్తే, కార్పొరేట్ సంస్థలు మాత్రం కేవలం లాభాల స్పృహనే కలిగి ఉంటాయి. కరోనా విలయ తాండవం చేస్తున్న వేళ, 15 కోట్ల మంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడిన వేళ, ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వేల కిలోమీటర్ల దూరంలోని స్వగ్రామాలను పయనమైన వేళ కూడా కోట్లాది మంది ఈ సంపద సృష్టికర్తలు ఆర్తనాదాలు జోలికి పోకుండా, ఆ సమయాన్ని కూడా తమ లాభాలార్జనకే కార్పొరేట్ సంస్థలు వినియోగించుకోవడం దేనిని సూచిస్తోంది? తమకు ఎటువంటి కనీసమైన మానవత్వం కూడా ఉండదనే విషయాన్ని ఈ సందర్భంలోనే ప్రధాని ముద్దుబిడ్డలైన అంబానీ, అదానీ సంస్థలు చాటిచెప్పాయి. దేశ ప్రజల కష్టార్జితంతో కోట్ల రూపాయల ఆస్తులకు పడగలెత్తిన కార్పొరేట్ దిగ్గజమైన అంబానీ ప్రజలకు వీసమెత్తు సహాయం కూడా చేయకపోగా, కరోనా కాలంలో కూడా తమ సంస్థ అత్యంత లాభాలు గడించిందని సిగ్గులేకుండా ప్రకటించడం, దేశం పట్ల వీరికి ఏమాత్రం బాధ్యత లేదనడానికి నిదర్శనం. ఇంకా సిగ్గుపడాల్సిన విషయమేమిటంటే ఇప్పుడు కూడా నరేంద్ర మోడీ ప్రభుత్వం వీరితోనే కునుకడం. దేశం ఏమైపోయినా, దేశ ప్రజలు ఎన్ని కష్టాలు పడ్డా తాను మాత్రం ఈ కార్పొరేట్ సేవలోనే తరిస్తూ ఉండడం.

మోడీ గారి స్వంత నియోజకవర్గమైన వారణాసి లోని ఎపెక్స్, మేక్స్వెల్, హెరిటేజ్ వంటి కార్పొరేట్ ఆసుపత్రులు కరోనా రోగులను చేర్చుకోవడానికి, కనీసం టెస్టులు చేయడానికి కూడా నిరాకరించాయని నేషనల్ హెరాల్డ్ పత్రిక ఏప్రిల్ 17వ తేదీన వార్త ప్రచురించింది. కార్పొరేట్ సంస్థలు ఎలా ఉంటాయో అనడానికి ఇవన్నీ కొన్ని ఉదాహరణలు మాత్రమే. అదే సందర్భంలో నేడు ప్రజల ప్రాణాలకు రక్షగా నిలుస్తున్నది ప్రభుత్వ ఆసుపత్రులే అన్నది కూడా ప్రజలు నిస్సందేహంగా గమనించారు. సంక్షోభాల కాలంలో ప్రజలకు అండగా నిలుస్తున్నవి ప్రభుత్వ రంగ సంస్థలే. కార్పొరేట్ రంగ నిర్వాకం గమనించే నేడు ప్రపంచంలోని అనేక దేశాలు ప్రభుత్వ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. కొన్ని ప్రవేటు సంస్థలను సైతం జాతీయం చేస్తున్నాయి. అయితే అదేం విచిత్రమో కానీ మోడీ ప్రభుత్వం మాత్రం కనీస విచక్షణ కూడా చూపడంలేదు.

దేశ ప్రజల ప్రాణాలు ఫణంగా పెట్టైనా కార్పొరేట్ సేవలోనే మునిగి తేలడమా? లేక అసలైన దేశభక్తులుగా ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయడమా అన్నది మోడీ ప్రభుత్వం తేల్చుకోవాలి. దేశభక్తులుగా నిలవదలచుకుంటే ప్రవేటీకరణ విధానాలు విడనాడడమే నేడు ఏకైక మార్గం. దీనికి భిన్నంగా, దేశ ప్రజలకు ఊపిరి పోస్తున్న ప్రభుత్వ రంగ పరిశ్రమలను అమ్ముకుంటూ పోతాను, కష్టకాలంలో ప్రజలకు ప్రాణవాయువు అందిస్తున్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రాణాలు తీసేస్తాను అంటే మాత్రం అది పచ్చి దేశద్రోహం తప్ప మరొకటి కాదు. దేశ ప్రజలు కూడా తేల్చుకోవాల్సిన రెండు విషయాలున్నాయి. ఈ కార్పొరేట్ భక్తులను సహించడమా? లేక వీరికి చరమగీతం పాడడమా? దేశభక్తి, ఆత్మ నిర్భర్ వంటి ఆకర్షణీయ నినాదాలకు మోనపోవడమా? లేక దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న ఆచరణను చూడడమా? "వట్టి మాటలు కట్టిపెట్టోరు- గట్టి మేల్ తలపెట్టవోరు, దేశాభిమానం నాకు కద్దని వట్టి గొప్పలు చెప్పుకోకోరు- పూని ఏదైనాను ఒక మేల్ కూరి జనులకు చూపవోరు" అన్న గురజాడ దేశభక్తి గేయం లోని మాటలు నరేంద్ర మోడీ ప్రభుత్వ పనితీరుకు అక్షర సత్యాలుగా నిలుస్తాయి. ప్రభుత్వ కపటత్వాన్ని ఎండగట్టేలా ప్రజలు చైతన్యం ప్రశ్నించడమే నేడు అత్యవసరం.

# ఈ దేశానికి కొత్త కాదు !


ప్రాణ వాయువు అందక ...
ప్రాణాలు పోవడం ఈ దేశానికి కొత్త
కాదు !
అబద్ధాన్ని నిజం అని నమ్మించి మోసం
చేసినప్పుడే
నిజాయితీ ఊపిరి ఆగిపోయింది...
మతాన్ని ముందు పెట్టి ...
పక్కనున్న మనిషిని పరాయివాణ్ని
చేసినప్పుడే...
మానవత్వం ఆఖరి శ్వాస విడిచింది...
డిగ్రీలున్నాయంటూ దొంగ సర్టిఫికెట్
పుట్టించినపుడే
అర్హతకు ఆయువు మూడింది...
ప్రశ్నిస్తే... దేశ ద్రోహిగా ముద్ర
వేసినప్పుడే
స్వేచ్ఛ ప్రాణం పోయింది...
పార్టీలను నివులునా చీల్చి...ప్రభుత్వాల్ని
కూల్చినప్పుడే
ప్రజాస్వామ్యానికి ఆక్సిజన్ ఆగింది...
పెద్ద నోట్ల రద్దు పేరుతో పెద్ద కోట్లకు
పహారా కాసినప్పుడే..
చెమట చుక్క బతుకు చితి-కి
పోయింది...
ఉద్యోగాల్లేక రేపటి తరం అధోగతి
పాలవుతుంటే...
పకోడీలు అమ్ముకోమన్నప్పుడే భవిష్యత్
బిక్కచచ్చిపోయింది...
చేతగాక చేతులెత్తేసి... పెట్రో ధరలు
పెంచి పిండుకున్నప్పుడే
సమర్ధత శవంలా చతికిల పడింది...
మండీలను ముండ మోయించి... రైతు
కుత్తుక మీద కత్తి పెట్టినప్పుడే...
దేశంలో చిత్తశుద్ధికి చివరి శ్వాస
పోయింది...
గడ్డాలు పెంచి... వేషాలు మార్చి...
అధికారం యావతో అంధకారాన్ని
ఏలుతున్నప్పుడే...
ఆశ అడుగంటింది...
కరోనాను మించిన చేతగానితనం దేశాన్ని
కమ్మేసినప్పుడే...
బతుకేంటో... రేపేంటో అనే భయం
బతికి... ధైర్యాన్ని చంపేసింది !
ఇప్పుడీ వైరస్ కరోనా ఓ లెక్కా ?
కోట్లలో లక్షల మందికి వచ్చి...
లక్షల్లో వేల ప్రాణాలు పోతుంటే...
ధేడేల్ ధడేల్ మని ఫిడేల్ వాయిస్తున్న
నిలువు గడ్డం నీరోలు...
కనీసం ఆక్సిజన్ అందించలేని
అసమర్థులు...
ఆలోచనలేని, ఆదుకోలేని, వ్యవస్థల్ని
సచేతనంగా నడపలేని...
దద్దమ్మల పెద్దమ్మలు...
ఈ కరోనాలకు చలిస్తారా ?
లేని సమర్థతను ఎక్కడి నుంచి దిగుమతి
చేస్తారు ?
అయినా కరోనా ఇప్పుడు మ్యుటేషన్లు
చూపిస్తోందేమో...
ఏడేళ్ల నుంచి ఏడాదికో రకంగా
మారుతున్న భక్త మ్యుటేషన్లు...
దేశాన్ని కమ్మేసి... ఆమ్మేశాయ్...
మనకి తెలియడం లేదంతే !
ఇన్ని ఊపిరులు ఆగినా... మన
రాజకీయం ఆగిందా ?
కొన్ని గొర్రెలు పోతే...
ఉన్న పుర్రెలతోనే క్షుద్రం చేద్దామనే
బరితెగింపు పెరిగింది తప్ప !
అందుకే...
ఆక్సిజన్ అందక ప్రాణాలు పోవడం ఈ
దేశానికి కొత్త కాదు !!
కానీ ఒక్కటే ఆశ...
ఇంత జరగక ముందే...
ఒక్కడు ఊపిరి ఆడటం లేదు అంటూ
విలవిలా కొట్టుకోగానే...
కళ్లు తెరిచింది అమెరికా !
ఆ ఫ్లాయిడ్ ప్రాణం విలువ...
అమెరికా పగ్గాలనే మార్చేసింది...
కొత్త భవిష్యత్ కి బాటలు వేసింది...
అందుకే అమెరికాను అభివృద్ధి చెందిన
దేశం అంటారేమో !
మన కళ్ల ముందే, ఇన్ని వ్యవస్థల ఊపిరి
తీసేశాం...
మనవి, మనవాళ్లవి... మన చుట్టూ ఉ
న్నవాళ్లవీ !
ఇన్నిన్ని ప్రాణాలు గాల్లో
కలిసిపోతున్నాయ్...
ఆక్సిజన్ అందక ఆయువు తీరిపోతోంది.
మరి ఇప్పుడైనా కళ్లు తెరుద్దామా ? వద్దా
?
తెలుసుకుందామా ? వద్దా ?
పోయే ప్రతీ ప్రాణం...
కొత్త ఆలోచనకి ఊపిరి పోయాలి !
మార్పు కోసం మన ప్రయత్నం
మొదలవ్వాలి !
మతంలోనో... మత్తులోనో...
మూర?త్వంలోనో... మునిగిపోతే
ఏదో రోజు మన ప్రాణం కూడా ...
నిశ్శబ్దంగా నిశీధిలో కలిసిపోగలదు !!

**సగటు భారతీయులు**

# మలేరియా రహిత భారతాన్ని నిర్మిద్దాం...!

**(నేడు ప్రపంచ మలేరియా దినం' సందర్భంగా)**

ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు 2007 నుంచి 25 ఏప్రిల్ రోజున 'ప్రపంచ మలేరియా దినం' నిర్వహించుట ఆనవాయితీగా వస్తున్నది. 2000 సంవత్సరం నుంచి మలేరియా నిర్మూలన, రోగ నిర్ధారణ, వైద్యరంగాల్లో ప్రపంచ దేశాలు గుణాత్మక ఫలితాలను సాధించి, పిల్లలను మరియు పెద్దలను మలేరియా నుంచి కాపాడటం జరుగుతోంది. గత రెండు దశాబ్దాలుగా 7 మిలియన్ల ప్రజలను మలేరియా నుంచి కాపాడటం మరియు 1 బిలియన్ జనులకు మలేరియా సోకకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. 'ప్రపంచ మలేరియా దినం -2021' నినాదంగా 'మలేరియా రహిత యజ్ఞంలో నేను ప్రథముడిగా నిలుస్తాను (జీరో మలేరియా స్టార్ట్ విత్ మీ)' అనే అంశాన్ని మరియు 'మలేరియా వ్యతిరేక లక్ష్మణరేఖలు గీద్దాం' అనే అంశాన్ని యువత కేంద్రంగా తీసుకొని సామాన్యులకు అవగాహన కల్పిస్తున్నారు. రాబోయే రోజుల్లో దాదాపు అన్ని ప్రపంచదేశాలు 'జీరో మలేరియా' దేశాలుగా రూపాంతరం చెందే దిశలో అడుగులు వేయడం సంతోషదాయకం. ప్లాస్మోడియం పరాన్నజీవి వల్ల సంక్రమించే మలేరియా ప్రాణాంతకమైన వ్యాధిగా గుర్తించబడింది. ఆడ అనాఫిలిస్ దోమ కాటు వల్ల మానవులకు సోకే మలేరియా అభివృద్ధి చెందుతున్న భారత్ లాంటి అధిక జనాభా కలిగిన దేశాల్లో ప్రమాదకరంగా మారడం విచారకరం. విశ్వవ్యాప్తంగా గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి ఏటా 229 మిలియన్ల ప్రజలు కొత్తగా మలేరియా బారిన పడుతున్నారని 'ప్రపంచ మలేరియా నివేదిక-2020' తేల్చింది. 2019లో 4.09 లక్షల మలేరియా మరణాలను ప్రపంచవ్యాప్తంగా గమనించారు. వరుసగా 3 ఏండ్ల మలేరియా కేసులు నమోదుకాని దేశాలను 'మలేరియా రహిత దేశాలు'గా ఐరాస ప్రకటిస్తున్నది. 2007లో యూఏఈ, 2016లో శ్రీలంక లాంటి 9 దేశాలను ఐరాస జీరో మలేరియా దేశాలుగా ప్రకటించింది. విశ్వవ్యాప్తంగా 106 దేశాలకు సంబంధించిన 3.3 బిలియన్ల జనులు మలేరియా బారిన పడే ప్రమాదపు అంచున ఉన్నారు. ప్రపంచ మలేరియా నివేదిక ప్రకారం 2018లో ప్రపంచ మలేరియా కేసుల్లో 93 శాతం ఆఫ్రికా దేశాల్లోనే బయట పడటం మరియు 94 శాతం మరణాలు రికార్డు కావడం జరిగింది. ప్రపంచ దేశాలు మలేరియా నిర్మూలనకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాయని, కొన్ని దేశాలు 'మలేరియా రహిత దేశాలు'గా ప్రకటించబడ్డాయని ఐక్యరాజ్యసమితి అభినందన పూర్వకంగా హర్షాన్ని వ్యక్తం చేసింది. 2025 నాటికి మరో 25 దేశాలు మలేరియా రహిత దేశాల జాబితాలో చేరేందుకు పటిష్టమైన కార్యాచరణ అమలు పరుస్తున్నాయి. మలేరియా కేసులు బయట పడుతున్న 87 దేశాల్లో 46 దేశాలు 2019లో 10 వేల కన్న తక్కువ కేసులను నమోదు చేశాయని, 2000లో 26 దేశాలు మాత్రమే ఉన్నాయని ఐరాస గుర్తు చేసింది. 2020 నాటికి మరో 24 దేశాలు గత 3 ఏండ్లుగా మలేరియా కేసులు నమోదు కాకుండా ఉన్నాయని, వీటిలో 11 దేశాలు మలేరియా రహిత దేశాల జాబితాలో చేరాయని వివరించింది. అనేక దశాబ్దాలుగా మానవాళిని పట్టి పీడిస్తున్న భయంకర మలేరియా వ్యాధిని కట్టడి చేయడానికి అంతర్జాతీయ సమాజం నడుం బిగించడం సంతోషదాయకం. మలేరియా నివారణకు వివిధ దేశాలు వివిధ రకాలైన కార్యాచరణలను అమలు పరచడంలో సఫలీకృతం కావడం గమనిస్తున్నాం. మలేరియా కట్టడికి ప్రభుత్వ రాజకీయ నిర్ణయం ప్రధానమైందిగా గుర్తించారు. మలేరియాను సమర్థవంతంగా కట్టడి చేయడానికి దోమల నిర్మూలన, పరిసరాల పరిశుభ్రత, వ్యాధి నిర్ధారణ మరియు సరైన చికిత్సల పట్ల ప్రభుత్వాలు సకారాత్మక చర్యలు తీసుకోవడంతో పాటుగా అవసర నిధుల కేటాయింపు సమయానుకూలంగా జరగాలి. చైనా, ఇరాన్, మలేషియా లాంటి మరో 8 దేశాలు 2020 నాటికి 'జీరో మలేరియా' దేశాలుగా గుర్తించబడినవి. భూటాన్, కోస్టారికా మరియు నేపాల్‌లు ఏడాదికి 100 లోపు కేసుల నమోదుతో మలేరియా రహిత దేశాల జాబితాలో చేరేందుకు సిద్ధంగా ఉన్నాయి. 1947లో భారత్ జనాభా 330 మిలియన్లు ఉండగా, అందులో ప్రతి ఏటా 75 మిలియన్ల ప్రజలకు మలేరియా సోకడం జరిగింది. 1994లో కేసుల సంఖ్య 2.51 మిలియన్ మరియు మరణాలు 0.99 మిలియన్



గుర్తించారు. అక్టోబర్-2020 వరకు 1.57 లక్షల మలేరియా కేసులు నమోదు కాగా, 2019లో 2.86 లక్షలు నమోదైనాయ్. 2000లో 29,500 మరణాలు నమోదు కాగా 2019లో మలేరియా మరణాల సంఖ్య గణనీయంగా పడిపోయి 7,700 లకు చేరడం శుభ పరిణామంగా గుర్తించారు. ఇండియాలో మలేరియా లాంటి 'వాహక జీవి ద్వారా కలిగే వ్యాధి (వెక్టర్ బార్న్ డిసీజెస్)' జాబితాలో డెంగ్యూ, ఫైలేరియాసిస్, కాలా-ఆజర్, జపనీస్ ఎన్సెఫలైటిస్ మరియు చికెన్ గున్యా లాంటి ప్రమాదకర రోగాలు దేశ వైద్యరంగానికి సవాళుగా నిలిచాయి. ఐరాస రూపొందించిన 'ప్రపంచ మలేరియా నివేదిక-2020' గణాంకాల ప్రకారం ఇండియాలో మలేరియా నివారణ చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని తేల్చింది. 2018 గణాంకాలతో పోల్చితే 2019లో మలేరియా కేసులు 21.3 శాతం మరియు మరణాలు 20 శాతం తగ్గాయని తెలుస్తున్నది. ఇండియాలో 2000-19 మధ్య రెండు దశాబ్దాల కాలంలో మలేరియా కేసులు 83.34 శాతం మరియు మరణాలు 92 శాతం తగ్గడంతో 'మిలినియమ్ డెవలప్‌మెంట్ గోల్స్ - 6' సాధించటంలో సఫలమైనట్లు గమనించారు. మన దేశంలో పశ్చిమ బెంగాల్, ఝార?ండ్, ఛత్తీస్‌గఢ్ మరియు యంపీల్లో అధిక మలేరియా కేసులను గమనించి, 'హై బర్డన్ టు హై ఇంపాక్ట్' ప్రణాళికలను అమలుపరిచారు. 2027 నాటికి ఇండియాను 'మలేరియా రహిత దేశం'గా ప్రకటించడానికి అనేక పటిష్ట కార్యక్రమాలను ప్రభుత్వాలు చేపట్టడం జరుగుతోంది. మలేరియాకు కారణమైన దోమ కాటును నివారించడం ప్రథమ కర్తవ్యంగా బావించాలి. దోమ కాటు నివారణకు దోమ తెరలు, దోమలను వికర్షించే క్రీమ్‌లు/ద్రవాలు/కాయిల్స్/మ్యాట్స్ వాడటం, శరీర అవయవాలు కప్పుకునేలా దుస్తువులు ధరించడం, డోర్‌లకు నెట్స్ అమర్చుకోవడం లాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి మురికి నీటి నిల్వాలు లేకుండా స్వచ్ఛ భారత్ నిర్వహించడం లాంటివి మలేరియా నిర్మూలనకు దోహదపడతాయి. మలేరియా నివారించదగిన వ్యాధి. సరైన అనగాహనతో అడ్డుకట్ట వేయడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. మలేరియా సోకినా భయపడకుండా అందుబాటులో ఉన్న సరైన చికిత్సతో సకాలంలో వైద్య సలహాలు తీసుకుంటే ప్రాణాపాయం తప్పుతుంది. కరోనా విజృంభనతో మలేరియా లాంటి ప్రాణాంతక వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే భారీ మూల్యం చెల్లించాల్సి రావచ్చని మరువరాదు. మలేరియాకు చికిత్స కన్న నివారణే సులభమని గమనిస్తూ, మలేరియా రహిత భారతదేశ నిర్మాణంలో మనందరం చేయి చేయి కలిపి ఆరోగ్య భారతాన్ని సుసాధ్యం చేద్దాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**కరీంనగర్ - 9949700037**

# అంతర్ రాష్ట్రాల దొంగలు అరెస్టు



ఒంగోలు ఏప్రిల్ 23ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ లో అంతర్రాష్ట్ర దొంగలు కృష్ణాజిల్లా ఘంటసాల కు చెందిన తాతా ప్రసాద్ అలియాస్ మామిళ్ళపల్లి శశికాంత్,నాగులుప్పలపాడు మండలం అమ్మనబోలు కి చెందిన విజయ్ కుమార్ లను, ఒంగోలు తాలూకా సిఐ %వా%. శివరామకృష్ణ రెడ్డి, ఎస్సై సోమశేఖర్ ల ఆధ్వర్యంలో ఒంగోలు సిసిఎస్ టీమ్, తాలుకా క్రైమ్ పార్టీ వారు ఇద్దర ముద్దాయిలను మంగమ్మ కాలేజీ జంక్షన్ వద్ద అరెస్ట్ చెసి, వారిని నాలుగు కేసులలో ముద్దాయిలుగా గుర్తించి, వారి వద్ద నుండి ముద్దాయిలు నుండి సొత్తును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు,

(1) హీరోహొండా స్పెండర్ బైక్ విలువ సుమారు 40,000/-

(2) తొమ్మిది సవర్ల బంగారు ఆభరణాలు

(3) 50,000 రూపాయలు డబ్బులును స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు ఐదు లక్షలు,

ముద్దాయిలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు దొంగతనాలు, అలాగే కొరిసపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక దొంగతనం, కేసులో అలాగే కర్నూలు జిల్లా బేతంచర్ల పోలీస్ స్టేషన్లో ఒక కేసు ముద్దాయిగా ఉన్నారు. ముద్దాయిలను పట్టుకోవడం లో అత్యంత నైపుణ్యం చూపించినఒంగోలు సిసిఎస్ సిబ్బంది, ఏ ఎస్ ఐ నాగేశ్వరరావు,హెడ్ కానిస్టేబుల్స్ కే. నరేష్, మాదాను హరిబాబు,కానిస్టేబుళ్లు రాఘువ, కృష్ణ,మరియు ఒంగోలు తాలూకా క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ కె.రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ గద్దె బాబు, కానిస్టేబుల్ కె. రవి లను తాలూకా సిఐ , ఎస్ ఐ వారిని అభినందించారు.

## రవాణా శాఖ మంత్రి పేర్ని నాని కి ధన్యవాదాలు-రోడ్డు సేఫ్టీ యన్.జి



గుంటూరు, ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి:ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఈ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల మరణాలు తగ్గించాలని అనేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పేర్ని వెంకటరామయ్య ఢిల్లీ లో జరిగిన 32వ జాతీయ రహదారి భద్రతా కార్యక్రమంలో పాల్గొన్నసందర్భంగా కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గారు రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.గత నెల లో నరసరావుపేట పట్టణంలో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పేర్ని నాని ని కలిసి పార్లమెంట్ సభ్యుడు అధ్యక్షులు గా జిల్లా కలెక్టర్ ఉపాధ్యక్షులుగా నూతన కమీటీ నియమించాలి అని రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజ తమ సంస్థ తరుపున లిఖితపూర్వకంగా కోరడం జరిగింది. మా సంస్థ అభ్యర్ధనని పరిగణనలోకి తీసుకొని సంబంధిత అధికారి ఐన రాష్ట్ర రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి యమ్. టి. కృష్ణబాబు పార్లమెంటు సభ్యుల నేతృత్వంలోనే ప్రతి జిల్లాలో రహదారి భద్రతా కమిటీ ఏర్పాటు చేయాలని ఈ కమిటీ లో ఉండవలసిన సభ్యుల మార్గదర్శకాలతో కూడిన ఆదేశాలు జారీచేశారు. ఈ అంశంపై రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం అని మేము తెలిపిన అంశంపై స్పన్దించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పేర్ని నాని కి ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు.

## దివ్యాంగులను ఆదుకోండి

**దివ్యాంగులను పైన చిన్న చూపు తగదు**
**జనసేన సైనికుడు గోగన ఆదిశేషు**



బాపట్ల ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి:ఈరోజు శనివారం 24 4 2021 బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ దివ్యాంగుల జనసేన సైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క శాసనసభ్యులు కి ఇచ్చే ఒక సంవత్సరానికి జీత బత్యాలు లక్షల 60 వేలు ప్రభుత్వం చెల్లిస్తూన్నది.బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆయనకు ప్రభుత్వం ఇచ్చే జీతబాత్యా లలో ఒక సంవత్సరం లో పొందే జీతం లో నాలుగో వంతు జీత భత్యం 6 లక్షల 90 వేల రూపాయలు, ప్రస్తుతం రాష్ట్రంలో రెండోసారి కరోనా వైరస్ ప్రభావం ఎక్కువగా ఉన్నందున బాపట్ల నియోజకవర్గ పరిధిలో నివసిస్తున్న దివ్యాంగుల కు వృద్ధులకు బియ్యం, ఉడతా భక్తిగా సరుకులు ఇవ్వాలని,దానితోపాటు ఖర్చుల నిమిత్తం ఒక నెలకు ఐదు వేల రూపాయలు ఇవ్వాల్సిందిగా జనసేన పార్టీ దివ్యాంగుల జనసేన సైనికుడు గోగన ఆదిశేషు డిమాండ్ చేస్తున్నారు.

## డైయిరీ ఉద్యోగుల దీక్షలకు సిఐటియు మద్దతు



ఒంగోలు ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: ఒంగోలు డెయిరీ ఉద్యోగులు, కార్మికులు వారికి జరిగిన అన్యాయం మీద వారి న్యాయమైన డిమాండ్ల సాధనకు చేస్తున్న ఆందోళనలో భాగంగా. 60 వ రోజు దీక్షలు ప్రకాశం భవనం మెయిన్ గేటు వద్ద జి.నారాయణరావు, అధ్యక్షతన జిల్లా సిఐటియు కార్యదర్శి అయ్యపురెడ్డి ప్రారంభించి ప్రసంగించడం జరిగినది. ఈ సందర్భంగా డెయిరీ ఉద్యోగులను భయపెట్టి ప్రలోభాలకు గురి చేసి మోసపూరితంగా ఉద్యోగాల నుండి తొలగించడం జరిగింది. అందువలన వారు అనేక ఆర్థిక మానసిక ఇబ్బందులకు గురికోవడం, ఎవరు పట్టించుకోకపోవడం, దారుణం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 130. ఉద్యోగులు, వారి కుటుంబాలకు రావలసిన ప్రతి పైసా చెల్లించి న్యాయం చెయ్యాలి. లేని పక్షంలో సిఐటియు డైయిరి ఉద్యోగుల ఆందోళన పోరాటానికి మద్దతునిచ్చి వారికి. సహాయ సహకారం అందిస్తాము.ఈ దీక్షలో కె,రామకృష్ణ , బి సుబ్బారావు, సిహెచ్ శ్రీనివాసులు, శ్రీనివాసరావు, కూర్చోవడం జరిగింది. తమకు నాయబద్ధంగా రావలసిన జీతభత్యాలు ఇతర బకాయిలు మరియు విఆర్ఎస్ 2020 బెనిఫిట్స్ గ్రాడ్యుటీతో సహా వెంటనే చెల్లించి తమకు తగిన న్యాయం చేయాలని డెయిరీ ఉద్యోగుల పోరాట కమిటి నాయకులు జి. నారాయణ రావు, కాటూరి శ్రీను, జి రాఘవ రావు , ఎం శ్రీనివాసరాస సిహెచ్ రాంబాబు, తదితరులు డిమాండు చేయడం జరిగినది. అలా జరగని ఎడల సమస్యలు పరిష్కరిచే వరకు ఈ ఉద్యమాన్ని కుటుంబ సభ్యులు వివిధ కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, మద్దతు తో ఉద్యమం ఆందోళనలతో చేస్తామని వారు తెలిపారు.

## సంచార జాతుల వారికి మాస్కుల పంపిణీ



బాపట్ల ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: మాస్కులు ధరించండి ప్రాణాలను కాపాడుకోండి అని ఎంపీడీఓ టి. ఉషరాణి అన్నారు.శనివారం దిండివారిపాలెం గ్రామ పరిధిలో ఉన్న అక్కిరెడ్డి కాలనీ వాసులకి మాస్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్లపాలెం వారు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ ఇనకొల్లు పోలీస్ రావు అధ్యక్షత వహించిగా ,ఎంపీడీఓ ముఖ్య అతిధి గా పాల్గొనరు. ఏ సందర్భంగా సంచార జాతుల వారికి మాస్కులు పంపిణీ చేస్తూ అందరు మాస్కులు ధరించి టీకా వేయించుకోవాలి, అని ఎంపీడీఓ అన్నారు.ఈ సందర్భంగా పోలీస్ రావు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజానికి అందరూ కృషి చేయాలి అని అంటూ 200 మందికి మాస్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు ఎం . ఓబద్యా, కె . ప్రేమరాజు తదితరులు పాల్గొన్నారు

## కరోనా కట్టడికి కఠిన ఆంక్షలు

**స్వచ్ఛందంగా వ్యాపారస్తులు మూసివేత**



బెల్లంకొండ: (ప్రజా పాలన) జిల్లా పరిధిలో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో బెల్లంకొండ పంచాయితీ కోవిడ్-19 నిబంధనల్లో ప్రకారం పంచాయతీ పరిధిలో సాయంత్రం 6 గంటల నుండి దుకాణాదారులు మూసివేయడానికి అన్ని సచివాలయంలో ఉన్న సిబ్బందికి పై అధికారులు తగు సూచనలు ఇచ్చారు అనంతరం బెల్లంకొండ ప్రధాన రహదారి వెంబడి ఉన్న షాపులు పురవీధుల్లో ఉన్న షాపులు స్వచ్ఛందంగా వ్యాపారస్తులు లాక్ డౌన్ నిర్వహించుకున్నారు ప్రతి ఒక్కరు మాక్స్ తప్పనిసరిగా ధరించాలని అవసరం అనుకుంటే తప్ప బయటికి రాకూడదని బెల్లంకొండ సర్పంచ్ గడ్డి పర్తి జ్యోతి సముద్రం ప్రజలను కోరారు ప్రతి ఒక్కరూ భౌతిక దూరం పాటించాలని కోరారు.

## నిరుపేదలకు సైతం కరోనా వైద్యం ప్రభుత్వం అందుబాటులో ఉంచాలి:నవతరం పార్టీ నేత డా.గోదా రమేష్ కుమార్ డిమాండ్



నరసరావుపేట,ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా వైద్యం సామాన్యులకు సైతం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నవతరం పార్టీ నరసరావుపేట పార్లమెంట్ ఇన్ ఛార్జ్ డా.గోదా రమేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈరోజు స్థానిక రొంపిచర్ల మండలం నల్లగార్లపాడులోని అంబేద్కర్ నగర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ రోజురోజుకు కరోనా వైరస్ విజృంభిస్తున్న క్రమంలో కరోనా వైద్యాన్ని తక్షణమే ప్రభుత్వం ఆరోగ్య శ్రీలో చేర్చి కరోనా వ్యాక్సిన్ ను బహిరంగ మార్కెట్ లో నిషేధించాలని కరోనా వైరస్ నివారణకై రోగులకు అందించాల్సిన ఇంజక్షన్లు బహిరంగ మార్కెట్ లో 30 నుండి 40వేల వరకు అమ్ముతూ నిరుపేదలకు కరోనా వైద్యం అందని ద్రాక్షలా మారిందని కరోనా వైద్యనిమిత్తం కేటాయించిన హాస్పటల్స్ లో నిరుపేదలకు తక్కువ బెడ్లు కేటాయించడం వలన కరోనా రోగులకు కొంతమందికే వైద్యం అందుతుందని ప్రైవేట్ హాస్పటల్స్ కు వెళితే లక్షలకు లక్షలు ప్యాకేజీ పేరుతో డబ్బులు కట్టలేక నిరుపేదల చావులు రోజురోజుకు పెరుగుతున్నాయని మన రాష్ట్రంలో విశాఖ ఉక్కు కర్మాగారంలో తయారై అన్ని రాష్ట్రాలకు ఆక్సిజన్ సిలిండర్లు సరఫరా చేస్తున్న క్రమంలో మనరాష్ట్రంలోని అన్ని హాస్పటల్స్ కు ఆక్సిజన్ సరిపడా అందించలేక పోవడం బాధాకరమని ప్రభుత్వం తక్షణమే మన రాష్ట్రంలో కరోనా వైద్య నిమిత్తం కేటాయించిన హాస్పటల్స్ కు సరిపడా ఆక్సిజన్ సరఫరా చేసిన తరువాతనే మిగతా రాష్ట్రాలకు ఎగుమతి చేయాలని ఆక్సిజన్ సిలిండర్ల పేరుతో కొన్ని ప్రైవేట్ హాస్పటల్స్ నిరుపేదల వద్ద దారుణంగా వసూళ్ళకు పాల్పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం రాష్ట్రంలో కరోనా వైద్యం అందిస్తున్న హాస్పటల్స్ కు సరిపడా ఆక్సిజన్ సిలిండర్లు అందించే విధంగా చర్యలు చేపట్టాలని బ్లాక్ మార్కెట్ లో కరోనా ఇంజక్షన్లను నిషేదించేవిధంగా చర్యలు చేపట్టి ఎప్పటికప్పుడు కరోనా వైద్యంకై కేటాయించిన హాస్పటల్స్ ను ఉన్నతాధికారులు తనిఖీలు చేపట్టి సామాన్యులకు సైతం కరోనా వైద్యం అందించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని రమేష్ కుమార్ డిమాండ్ చేశారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



రాజుపాలెం, ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: కరోన వైరస్ సెకండ్ వే ఉధృతంగా ఉండటంతో వైరస్ ను తటుకోనేందుకు మండల పరిధిలోని బీరవల్లిపాయ గ్రామంలో ఆయు సంవాద్ కార్యక్రమంలో భాగంగా గణపవరం ఆయుష్ డాక్టర్ వి .బాలకృష్ణ ఆయుర్వేద వైద్య శిబిరం మరియు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించి 250 మందికి ఆయుర్వేద మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు, ఈకార్యక్రమంలో బీరవల్లీపాయ గ్రామ సర్పంచ్ పసుపులేటి సాంబశివరావు, ఉపసర్పంచ్ పసుపులేటి వెంకటస్వామి ,వైద్య సిబ్బంది ఎస్ కె జిలాని తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ విగ్రహాన్ని అవమానించిన యువకులను కఠినంగా శిక్షించాలి

బాపట్ల,ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి:చెరుకుపల్లిలో డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ విగ్రహాన్ని అవమానించిన యువకులను కఠినంగా శిక్షించాలని మరోసారి ఇటువంటి ఘటనలు జరిగితే ఉద్యమాలు చేస్తామని అంబెడ్కర్ సేవా సమైఖ్య గౌరవాధ్యక్షుడు మందపాటి పరమానందకుమార్ తెలిపారు.కర్లపాలెం ఐలాండ్ సెంటర్లో అంబెడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కత్తి రాజేష్, సలగల ధర్మేంద్ర, పేర్లి రాజేష్, దాస్, నన్నమూడి శ్రీనివాసరావు, కాగిత సుధాకర్, మేకల రాజశేఖర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో కొనసాగుతున్న కోవిడ్-19 నిషేధాలు

**నిబంధనలు పాటించని వారిపై చర్యలు తప్పవు**
**మూతపడిన దుకాణాలు**



బెల్లంకొండ, ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి:మండలంలో కొనసాగుతున్న కోవిడ్-19 నిషేధాలు మండలంలోని శుక్రవారం సాయంత్రం నుండి కరోనా నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నారు అన్ని గ్రామాల్లో దుకాణాలు సాయంత్రం 6 గంటల తర్వాత మూత బడుతున్నాయి మండలంలో కోవిడ్-19 పాజిటివ్ కేసులు నమోదు అవడంతో %ఎశీజఱు%-నిషేధాలను జిల్లా పరిపాలన అధికారి ఆదేశాల మేరకు అమలు చేస్తున్నట్లు బెల్లంకొండ ఎస్ ఐ కె రాజశేఖర్ తెలిపారు మండలంలో కరోనా కలవర పెడుతుంది రోజురోజుకు పెరుగుతున్న కేసులు మండల ప్రజానికాన్ని కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి అప్రమత్తత తో ముందస్తు జాగ్రత్తలే మహమ్మారి నుండి బయట పడేందుకు వైద్య సేవల విషయంలో అదే చొరవతో ముందుకు వెళ్లాల్సిన అవసరాని పరిస్థితులు చాటి చెబుతున్నాయి మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు మాక్స్ ధరించని వారికీ అధిక మొత్తంలో జరిమానా విధిస్తామని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు సాయంత్రం ఆరు గంటల తర్వాత వ్యాపార దుకాణాలు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తే వారి మీద చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు మెడికల్ షాపుల కే సడలింపు ఉందని వివరించారు మాస్కులు ధరించడం జన సమూహాల మధ్య భౌతిక దూరం పాటించటం శానిటైజర్ ను ఉపయోగించాలని సూచించారు పండగలను ఇంటి వరకు పరిమితంగా చేసుకోవాలని వివరించారు నిబంధనలు పాటించి ప్రతి ఒక్కరూ కరోనా నివారణకు సహకరించాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం తన మొండి వైఖరి తో విద్యార్థుల జీవితాలను ఫణంగా పెట్టవద్దు:కోడెల శివరామ్



సత్తనపల్లి, ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: ఈ సందర్భంగా సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేత డాక్టర్ కోడెల శివ రామకృష్ణ గారు మాట్లాడుతూకరోనా మహమ్మారి రోజు రోజుకి విస్తృతంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బోర్డు పరీక్షలు రద్దు, వాయిదా వేస్తుంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రం పరీక్షలు నిర్వహించి తీరుతామని చెప్పడం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటమేనన్నారు.కరోనా మహమ్మారి వ్యాప్తి వేగంగా ఉన్న నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వైద్య నిపుణులు పరీక్షలు రద్దు చేయాలని చెబుతున్నప్పటికీ ప్రభుత్వం పెడచెవిన పెట్టడం దారుణమన్నారు.దాదాపుగా 15 లక్షల మంది విద్యార్థులకు పది, ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తే విద్యార్థులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితర సిబ్బంది మొత్తం సుమారుగా 60 లక్షల మంది దాకా కరోనా మహమ్మారి బారిన పడే ప్రమాదం ఉందని, కావున ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి వెంటనే పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# ప్రభుదాస్ పై దాడి చేసి కుల, దూషణ చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి:మాల మహానాడు






వినుకొండ, ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి:నూజండ్ల మండలం లో దార్ల ప్రభుదాస్ పై కులదూషణకు దిగి,దాడి చేసిన ముద్దాయిలను తక్షణమే అరెస్ట్ చేయాలని మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోదా జాన్ పాల్ డిమాండ్ చేశారు శనివారం తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల మండలం లోని కొండల రాయుని పాలెం గ్రామానికి చెందిన దార్ల ప్రభుదాసు పై దాడి చేసిన అగ్రకుల ముద్దాయిలు అరెస్టు చేయాలని నూజండ్ల మండల మాలమహానాడు అధ్యక్షుడు గుడిపూడి ఏసురత్నం అధ్యక్షతన మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద నియోజకవర్గ కమిటీ మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోదా జాన్ పాల్ పాల్గొని శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 23వ తేదీన మాల కులానికి చెందిన ప్రభుదాస్ పై అదే గ్రామానికి చెందిన జాగర్లమూడి చంద్రబాబు, జాగర్లమూడి అశోక్, జాగర్లమూడి వెంకట్రావు,మాదాల సురేష్, పారా హరిలు కుల దూషణ కు దిగి,దాడి చేసిన ముద్దాయిలను నేటికి అరెస్టు చేయకపోవడం వల్ల బాధితులను సాక్షులను బెదిరిస్తూ వారి పెన్షన్ నిలిపివేయడం జరిగింది . ఇటువంటి ముద్దాయిలను తక్షణవే అరెస్ట్ చేయించి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, పెన్షన్ నిలిపివేయటానికి కారణమైన పంచాయతీ సెక్రటరీ ని సస్పెండ్ చేయాలని జరిగిన విషయం %వీణా% కి తెలియచేసినప్పటికి పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అధికారుల నిర్లక్ష్యం వలనే దాడులు జరుగుతున్నాయని గోదా జాన్ పాల్ ఆవేదన వ్యక్తం చేశారు ....ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి కీర్తిపాటి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మతోటి పాల్, భాదితుడు దార్ల ప్రభుదాన్,కొమ్మనబోయిన కొండలు, గుడిపూడి రమేష్, సాతులూరి లాలిబాబు, గుండాల కొండలు,చావా సామియేలు, గొట్టిపాటి యోగి,గుత్తికొండ బాలస్వామి పాల్గొన్నారు.

## నకరికల్లు మండలంలోని అన్ని గ్రామాల్లో మధ్యాహ్నం వరకే వ్యాపారాలు నిర్వహణ:ఎస్పై ఉదయ బాబు



నకరికల్లు, ఏప్రిల్ 24, ప్రజాపా లన ప్రతినిధి: కరోన వైరస్ కేసులు ఎక్కువగా నమోదవుతున్న కారణంగా ఆదివారం నుండి మధ్యాహ్నం వరకే షాపులు నిర్వహించుకోవాలని నకరికల్లు ఎస్ఐ పి ఉదయబాబు అన్నారు మండలంలో అన్ని గ్రామాల లోగల హొటళ్ళు టీస్టాళ్ళు చిల్లరకొట్లు ఫ్యాన్సీ షాపులు తోపుడు బండ్లు ఉదయం 6 గంటలనుండి మధ్యాహ్నం 3గంటలవరకు మాత్రమే నిర్వహిం చాలని అన్నారు.మధ్యాహ్నం 3గంటల తరువాత మూసివేయాలని అన్నారు లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.అదే విధంగా ప్రజలు తప్పనిసరిగా మాస్కులు ధరించి సామాజికదూరం పాటించాలని అన్నారు.మాస్కులు లేకుండా బయటకు వస్తే అపరాధరుసుము విధిస్తామని అన్నారు.మండలంలో కరోనా నివారణకు పోలీసుశాఖకు ప్రజలు సహకరించాలని ఆయనకోరారు అలాగే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్కు శానిటేజర్ వాడాలని తప్పనిసరిగా అయితేనే బయటికి రావాలని ఈ నెల 28వ తేదీ నుండి 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వారికి ప్రభుత్వం ఉచిత టీక ఇస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఆ యొక్క టీకా కోసం రిజిస్టర్ చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ప్రారంభమైన జ్యోతిర్మయి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ



వేటపాలెం, ఏప్రిల్ 23, ప్రజాపాలన ప్రతినిధి: వేటపాలెం మండల పరిధిలోని ఆమోదగిరి పట్నంలో శుక్రవారం శ్రీ జ్యోతిర్మయి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ను ఎమ్మెల్సీ శ్రీమతి పోతుల సునీత చేతుల మీదుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా పాల్గొన్న పోతుల సునీత మాట్లాడుతూ వేటపాలెం మండలంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఏర్పాటు జరగడం అభినందించవలసిన విషయమని, ఈ సొసైటీ ద్వార ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని సంఘ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్య వైశ్య ప్రముఖ్ పోతుల సురేష్, మాజీ ఎంపిపి శ్రీమతి బండ్ల తిరుమల దేవీ, శాంతి నికేతన్ సంఘ అధ్యక్షురాలు శ్రీమతి జి సుశీల, ఏపీ ఆర్టీఐ సొసైటీ ఉపాధ్యక్షులు నాసిక శివాజీ, సంస్థ అధ్యక్షులు జి. బెంజిమెన్, కార్యదర్శి డి. ప్రకాష్, మాజీ కౌన్సిలర్ బుల్లిబాబు, కార్యకర్తలు, అభిమానులు, సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దోపిడీ దొంగల అరెస్ట్ !

- ఒంటరి మహిళలే లక్ష్యంగా అభరణాల చోరీ
- దొంగిలించిన వస్తువుల విక్రయానికి హెడ్ కానిస్టేబుల్ సహకారం
- మొత్తం నలుగురు నిందితుల్ని అరెస్ట్ చేసిన అర్బన్ పోలీసులు
- కేసు వివరాలు వెల్లడించిన అర్బన్ ఎస్పీ ఆర్.ఎన్ అమ్మిరెడ్డి



గుంటూరు, ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి:ఒంటరి మహిళలే లక్ష్యంగా చేసుకొని ఆభరణాలు దొంగిలిస్తున్న దోపిడీ ముఠాని, దొంగిలించిన వస్తువుల విక్రయానికి సహకారం అందించిన హెడ్ కానిస్టేబుల్ ని, చోరీ సొత్తు అని తెలిసి కూడా కొనుగోలు చేసిన బంగారు నగల వ్యాపారిని అర్బన్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుండి 2,50,000 విలువ చేసే ఆభరణాల్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఎస్పీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అర్బన్ ఎస్పీ ఆర్.ఎన్ అమ్మిరెడ్డి మాట్లాడారు. వెంగళాయపాలెంలోని శ్రీశైలం కాలనీలో నివాసం ఉంటున్న....పువ్వాడ విజయలక్ష్మి ఒంటరిగా ఇంట్లో టీవీ చూస్తున్న సమయంలో....చింతలపూడి సాగర్ బాబు, పాదర్తి సురేష్, అచ్చి చిన్న సైదారావు అనే వ్యక్తులు ఆమె మెడలోని చైన్ని లాక్కొని వెళ్ళిపోయారు. ఇలా వీరంతా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఒంటరి మహిళలే లక్ష్యంగా ఆభరణాలు చోరీ చేసి పలు కేసుల్లో నిందితులుగా ఉన్నారు.

## ధూళిపాళ్ల అరెస్టును స్వాగతిస్తున్నాం:సర్పంచ్‌లు



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి:అవకాశాలను ఆసరా గా చేసుకొని కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని కొల్లగొట్టిన మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ను ఏసీబీ అధికారులు అరెస్టు చేయడాన్ని తామంతా స్వాగతిస్తున్నామని పలు గ్రామాల పంచాయతీ సర్పంచులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు గ్రామాల సర్పంచ్ లు మాట్లాడారు.మామిళ్లల్లి గ్రామ సర్పంచ్ జాలాది యానాదిరావు మాట్లాడుతూ సహకార రంగంలో వున్న సంగం డెయిరీ ని ధూళిపాళ్ల తన జాగీరు గా మార్చుకుని పాల ఉత్పత్తి దారుల కష్టాన్ని దోచేశాడని ఆరోపించారు. మన్నవ గ్రామ సర్పంచ్ బోనిగల నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ తమ గ్రామంలో రూ. 6.5 కోట్లతో నిర్మించిన ఎత్తిపోతల పథకం నిర్మాణం లో రెండు కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి మిగిలిన సొమ్మును నరేంద్ర తన అనుచరులతో కలిసి స్వాహా చేశారని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నీరు-చెట్టు పథకం కింద చెరువుల మట్టి త్రవ్వకాలలో నరేంద్ర కోట్లాది రూపాయల అవినీతిని మూటగట్టుకున్నారన్నారు. నరేంద్ర ఎమ్మెల్యే గా తమ పార్టీకి చెందిన కార్యకర్తలు పై అక్రమ కేసులు బనాయించి వేధింపులు కు గురి చేశారని నిరసన తెలియజేశారు. ఇప్పటికయినా నరేంద్ర అక్రమాలకు పూర్తిగా తెర పడాల్సిన ఆవశ్యకత ఎంతయినా ఉందన్నారు. ఇంకా సమావేశంలో నండూరి గ్రామ సర్పంచ్ అక్కి నాగరాజు, మాచవరం సర్పంచ్ మిక్కిలి రామస్వామి, ములుకుదురు గ్రామ సర్పంచ్ వెంకట సుబ్బారావు, దొప్పలపూడి సర్పంచ్ కర్రీ రమేష్, ఆరేమండ గ్రామ సర్పంచ్ వెంకతప్పయ్య,చిన ఇటికంపాడు గ్రామ సర్పంచ్ ఆకిశెట్టి గాంధీ, తదితర పలుగ్రామాల సర్పంచ్ లు మాజీ జడ్పిటీసీ కోటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కమ్యూనిస్టులతో టీడీపీ పోత్తు దిశగా అడుగులు

విజయవాడ, ఏప్రిల్ 24, :చంద్రబాబు ఏదో ఒకటి చేయాలి. ఇటు పవన్ కల్యాణ్ ను తనవైపునకు తిప్పుకోవాలి. లేదంటే మరో మార్గం చూడాలి. వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయడం మాత్రం అసాధ్యమని చంద్రబాబు నిర్ణయించారు. మరోసారి అపజయాన్ని ఎదుర్కనేందుకు సిద్ధంగా లేని చంద్రబాబు తొలుత బీజేపీతోనే సయోధ్య కోసం ప్రయత్నిస్తున్నారు. బీజేపీ జగన్ కు ఇచ్చిన ప్రయారిటీ చంద్రబాబుకు ఇవ్వడం లేదు. చంద్రబాబు వల్ల ఉపయోగం లేదని కూడా బీజేపీ గట్టిగా నమ్ముతుంది.మరోవైపు రాష్ట్ర నేతల్లో అత్యధిక మంది టీడీపీతో పొత్తును వ్యతిరేకిస్తున్నారు. దీంతో చంద్రబాబు ఆశలు నెరవేరే అవకాశాలు కష్టమే. ఇక పవన్ కల్యాణ్ ను మంచి చేసుకోవడం ఒక్కటే మార్గం. బీజేపీ లేకపోయినా పవన్ కల్యాణ్ అండ ఉంటే కొంత బలం పెరుగుతుందని చంద్రబాబు విశ్వసిస్తున్నారు. కానీ తరచూ పార్టీల జెండాలను మారుస్తూ ఉంటే పవన్ కల్యాణ్ తన ఇమేజ్ డ్యామేజీ అవుతుందని భావిస్తున్నారు. బీజేపీ అంగీకరిస్తే టీడీపీతో కలిసేందుకు పవవ్ కల్యాణ్ ఇష్టపడుతున్నారు. కానీ చంద్రబాబును బీజేపీ దరి చేరనివ్వడం లేదు.అయితే ఇప్పుడు చంద్రబాబు వద్ద ఒకే ఒక్క ఆప్షన్ ఉంది. కాంగ్రెస్ తో కలవడమే. కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుంటే కమ్యునిస్టు పార్టీలు కూడా కలసి వస్తాయి. పెద్ద కూటమిగా ఏర్పడుతుంది. బీజేపీ, జనసేన కూటమికి ధీటుగా తమ కూటమి ఉంటుందని చంద్రబాబు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ మీద ఇప్పుడిప్పుడే ఏపీ ప్రజల్లో ఆగ్రహం తగ్గుతుంది. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా కూడా అనారోగ్య కారణాలతో బయటకు రావడం లేదు. దీంతో ఆ ప్రభావం పెద్దగా ఉ ండదని చంద్రబాబు అనుకుంటున్నారు.ఇక ప్రత్యేక హోదా కాంగ్రెస్ తోనే సాధ్యమని ప్రజల ముందుకు మరోసారి వెళ్లే వీలుకలుగుతుంది. మోదీ ప్రభుత్వంపై కూడా వ్యతిరేకత దేశ వ్యాప్తంగా వ్యక్తమవుతుంది. గత ఎన్నికల్లోనే బీజేపీని ఏపీ ప్రజలు పక్కన పెట్టారు. ఈసారి జనసేన కలిసినా ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. దీనికి తోడు కాంగ్రెస్, కమ్యునిస్టులతో పొత్తు పెట్టుకుంటే తక్కువ స్థానాలతో సరిపెట్టేయవచ్చు. ఈ నేపథ్యంలో ఈ ప్రతిపాదనపై చంద్రబాబు పార్టీ సీనియర్ నేతలతో సీరియస్ గా చర్చిస్తున్నట్లు తెలిసింది. చంద్రబా?బ ఫస్ట్ ఆప్షన్ మాత్రం బీజేపీయేనట. చూడాలి ఏం జరుగుతుందో?

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ 1000 మెడికల్ కిట్లు పంపిణీ



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో హొమ్ ఐసోలేషన్ లో ఉన్నవారికి 1000 మెడికల్ కిట్లు పంపిణీ .. కలెక్టరు ఏ.యండి . ఇంతియాజ్ .. కోవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయినవారు ఇంటి వద్దనే ఉండి వైద్యసహాయం పొందేవిధంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అందిస్తున్న మెడికల్ కిట్ ఎంతో ఉపయోగకరమని జిల్లా కలెక్టరు ఏ.యండి . ఇంతియాజ్ అన్నారు . నగరంలోని కలెక్టరు క్యాంపు కార్యాలయంలో శనివారం మెడికల్ కిట్స్ పంపిణీని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణాజిల్లా శాఖ ప్రెసిడెంట్ మరియు జిల్లా కలెక్టరు ఏ.యండి . ఇంతియాజ్ ప్రారంభించారు . ఈసందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ఈమెడికల్ కిట్లో రూ . 1080 / - లు విలువైన మందులు ఉన్నాయని , హొమ్ ఐసోలేషన్ లో ఉన్న వారు వీటిని ఉపయోగించి వైరస్ నుండి బయటపడవచ్చునని కలెక్టరు అన్నారు . రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణాజిల్లా శాఖ 1000 కిట్లు పంపిణీకి సిద్ధంగా ఉంచిందని , ఆధార్ కార్డు , రిపోర్టు చూపించి గాంధీనగర్ లో ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ , కృష్ణాజిల్లా శాఖ కార్యాలయం నుండి పొందవచ్చునని కలెక్టరు అన్నారు . లయన్స్ డిస్ట్రిక్టు గవర్నరు కృష్ణా జిల్లా పుట్టగుంట సతీష్ 1000 కిట్లను ఉచితంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి అందించారని ఈ సందర్భంగా కలెక్టరు అభినందించారు . జిల్లాలోని మరికొంతమంది దాతలు కోవిడ్ బాధితులను ఆదుకోవడానికి ముందుకు రావాలని కలెక్టరు అన్నారు . కోవిడ్ నియంత్రణకు , వ్యాక్సినేషన్ మొదలగు కార్యక్రమాలు ప్రభుత్వ పరంగా ప్రజలకు అందిస్తున్నామని అన్నారు . ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల్లో ఇటువంటి దాతలు కూడా భాగస్వాములై కోవిడ్ బాధితులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టరు అన్నారు . కోవిడ్ రోగి ఇంట్లోనే ఏకాంతవాసం చేస్తూ మందులు కోసం కాలుబయటకు పెట్టవల్సిన అవసరం లేకుండా అన్నిరకాల మందులను ఈ మెడికల్ కిట్లో ఉంచారని , ఈ అవకాశాన్ని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు ఏ.యండి . ఇంతియాజ్ అన్నారు . ఈసమావేశంలో జాయింట్ కలెక్టరు ( అభివృద్ధి ) యల్ . శివశంకర్ , జాయింట్ కలెక్టరు ( సంక్షేమం ) కె . మోహన్ కుమార్ , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణాజిల్లా శాఖ ఛైర్మన్ డా . జి . సమరం , సెక్రటరీ డా . ఇల్ల రవి , పాల్గొన్నారు.

## సంగం డెయిరీ నిర్వీర్యం కోసమే ధూళిపాళ్ల అరెస్టు: దేశం నాయకులు

పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి:రాజకీయంగా మాజీ ఎమ్మెల్యే సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ను దెబ్బ తీయాలని దురుద్దేశ్యంతో నే వైకాపా ప్రభుత్వం అరెస్టు చేసినట్లు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సాంబశివరావు అన్నారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంగం డెయిరీ అభివృద్ధి లోను పాలవుత్పత్తి దారులకు సహకారాన్ని అందించడంలోను గత 47 సంవత్సరాలు గా ధూళిపాళ్ల కుటుంబ త్యాగం ఎంతో ఉందన్నారు. సంగం డెయిరీ డైరెక్టర్ మండల తెలుగుదేశం అధ్యక్షుడు బొర్రురామారావు మాట్లాడుతూ పాల ఉత్పత్తి దారుల సంక్షేమం కోసం అభివృద్ధి నిమిత్తం కోట్లాది రూపాయలు బోనస్ పంపిణీ చేసిన ఘనత నరేద్రకుమార్ కే దక్కుతుందన్నారు. బోనస్ పంపిణీ లో అక్రమాలు జరిగాయంటూ స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య చేసిన ఆరోపణలు వాస్తవం కాదన్నారు. సంగం డెయిరీ దిన దినా భివృద్ధికి తోడ్పడుతూ ప్రజల సంక్షేమాన్ని కాపాడుతూ ముందుకు వెళుతున్న ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పై అక్రమ కేసులు మానివేసి ఆయన్ని వెంటనే విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. సమావేశంలో ఇంకా పఠాన్ అహమ్మద్ ఖాన్, జడవల్లి సీతారామయ్య,అనిశెట్టి విరబాబు,ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.




# రాత్రివేళలలో కర్ఫ్యూ



నందిగామఏప్రిల్24ప్రజాపాలన:కరోనా ప్రభావం ఎక్కువ కావడం వల్ల నందిగామ పోలీస్ వారు కర్ఫ్యూ విధించడం జరిగిందనిర్యాలీ నిర్వహించడం జరి గిం ది నందిగామ డీఎస్పీ ఆదేశాల మేరకు నందిగామ సీఐకనకారావు తెలియచేయడం జరిగిందికావున రాత్రి 9 గంటల నుంచి ఎవరు బ యటకి రవద్ధని పోలీస్ వారి హెచ్చరిక జారీ చే యడం జరిగింది.ఈ కార్య క్ర మంలోఎస్ఐ హరి ప్రసాద్ తాతాచారి కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంతో వ్యాపారం....

కరోనా కాటేస్తోంది. దేశ పౌరుడికి సంక్షోభ కాలంలో కనీస మద్దతు లభించదు. ఆస్పత్రిలో బెడ్ దొరకదు.. ఊపిరి ఆడకపోతే ఆక్సిజన్ అందదు.. చివరికి ప్రాణాలు నిలబెట్టుకోవడానికి ఓ టీకా కూడా దొరకదు. ప్రజలందరూ ఎవరి ఖర్మను వారు అనుభవించాల్సిందే. 130 కోట్ల మంది ప్రజలు భయంతో బతుకుతున్నారు. రాత్రి పడకుంటే మళ్లీ లేస్తామా లేదా అన్నంత భయంతో బతుకుతున్నారు. అయితే ఈ భయాల్లోనూ రకాలున్నాయి. ఓ పది శాతం మందికి ధీమా ఉంది. ప్రజల సొమ్ములతో కట్టిన ఆస్పత్రులు? అత్యాధునిక వైద్య సౌకర్యాలు తమకు అందుబాటులో ఉంటాయని వారందరికీ ధీమా ఉంది. కనీసం డబ్బులతో అయినా చావకుండా బతకుతామని చాలా మందికి ధైర్యం ఉంది. కానీ.. తొంభై శాంత మంది ప్రజలు భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. ఈ పరిస్థితికి కారణం ఎవరు..?. దేశంలో వైరస్ ఇప్పుడు నలుమూలలా పాకిపోయింది. ఎంతగా అంటే.. చాలా ప్రాంతాల్లో పాజిటివిటీ రేట్ యాభై శాతం ఉంది. అంటే సగానికి సగం మంది వైరస్ బారిన పడ్డారు. ఇంత దారుణమైన పరిస్థితి ఎందుకొచ్చింది. కరోనా వైరస్‌ను తొక్కేశామని.. ప్రపంచానికే ఆదర్శంగా నిలిచామని స్వకుచమర్ధనం చేసుకున్న పాలకులు ఇప్పుడు.. కూడా అదే పని చేస్తున్నారు కానీ.. తప్పు ఎక్కడ జరిగిందో గుర్తించడానికి సిద్ధపడటం లేదు. నిప్పుల మీద దుప్పటి కప్పినట్లుగా? వైరస్ ప్రభావాన్ని నిపుణులు చెబుతున్నా? పట్టించుకోకుండా.. నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారు. దాని ఫలితమే ఇప్పటి పరిస్థితి. దేశంపై పెను ప్రళయంలా విరుచుకుపడిన వైరస్ ఇప్పుడు స్మశానాలను ఇరవై నాలుగు గంటలూ పని చేసేలా చేస్తోంది. ఆస్పత్రుల్లో ఖాళీ లేకుండా చేస్తోంది. మొదటి విడత వైరస్ విజృంభణను పాలకులు ఓ సంక్షోభంలా చూడలేదు. ఓ అవకాశంలా చూశారు. ఆ ప్రయత్నాల్లో చిత్తశుద్ధి లేకపోవడంతో.. వైరస్‌ను కట్టడి చేయలేకపోయారు. కానీ తొక్కి పెట్టారు. ప్రజల్ని మభ్య పెట్టారు. వైరస్ అంతమయిందనే భ్రమను కల్పించారు. చివరికి లాక్ డౌన్‌ను కూడా వ్యాపారం.. రాజకీయం చేసేశారు. లాక్‌డౌన్ అనేది ప్రజలకు కష్టమేమెవో కానీ.. పాలకులకు మాత్రం? ఆదాయవనరులా మారింది. లాక్ డౌన్ తర్వాత జీఎస్టీ పన్నుల ఆదాయం రూ. లక్షా ఇరవై ఐదు వేల కోట్లకు పెరిగింది. ఎలా పెరిగింది. దేశంలో పేదల కుటుంబాల సంఖ్య పదమూడు కోట్లకు పెరిగింది. మధ్య తరగతి నుంచి పేదల స్థాయికి ఐదు కోట్ల కుటుంబాలు పడిపోయాయి. దేశంలో ఒకరిద్దరు కార్పొరేట్లు తప్ప అందరూ నష్టపోయారు. మరి ప్రభుత్వానికి ఆదాయం ఎలా పెరిగింది..? కరోనా బూచి చూపి వడ్డించిన పన్నులతో పెరిగింది. లాక్‌డౌన్ దెబ్బకు? సర్వం కోల్పోయిన జనం కొన్ని లక్షల మంది ఉన్నారు. కానీ ఆ సమయంలో మరోసారి ఇలాంటి మహమ్మారి వస్తే ఎలా ఎదుర్కొవాలన్న ఆలోచన చేయలేదు. దేశంలో వైద్య మౌలిక సదుపాయాలు పెంచడానికి పైసా కూడా ఖర్చు పెట్టలేదు. అనుభవాలు నేర్పిన పాఠంతో ప్రజలకు భరోసా ఇద్దామనే ప్రయత్నం చేయలేదు. కరోనా మొదటి వేవ్ వచ్చినప్పుడు కనీసం శానిటైజర్ కూడా లభించేది కాదని ఇప్పుడు? శానిటైజర్లు, మాస్కులు? పీపీఈ కిట్లు అన్నీ.. సొంతంగా ఉత్పత్తి చేసుకుంటున్నామని కొంత మంది సోకాల్డ్ దేశభక్తులు ప్రచారం చేసుకుంటూ ఉంటారు. ఇలాంటివి మంచివే.. కానీ.. ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు ఎందుకు పెంచలేదు..? మహమ్మారి మళ్లీ విరుచుకుపడే ప్రమాదం ఉందన్న ఆలోచన ఎందుకు చేయలేదు..? అన్నది ఎవరికీ అర్థం కాని విషయం. ఏడాదిలో కరోనాను ఎదుర్కొనేందుకు ఏం చేశారు..? కరోనా సాకు చెప్పి? కేంద్రం.. రాష్ట్రాలు వందల కోట్ల విరాళాలు వసూలు చేశాయి. అంతకు మించి.. కొన్ని లక్షల కోట్ల అప్పు చేశాయి. అంతే కాదు.. ప్రజల ఆదాయం పడిపోయిందని.. ధరలు పెరుగుతాయని తెలిసి కూడా.. పెట్రో పన్నులు బాదేశారు. ఇదంతా ప్రజల కోసమేనని చెప్పారు. కానీ? ఆ సొమ్ములతో కనీసం ఒక్క వెంటిలేటర్ అయినా కొనుగోలు చేశారా అన్నది ఇప్పుడు ప్రశ్న. ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశంలో భారత్ రెండోది. జీవన శైలి కూడా భిన్నం. భారత్ లాంటి చోట్ల కరోనా వ్యాప్తి అంటూ జరిగితే? కట్టడి చేయడం అసాధ్యమని.. నిపుణులు చెప్పాల్సిన పని లేదు. కామన్‌సెన్స్ ఉన్న వారు అంచనా వేస్తారు. మరి పాలకులు ఎందుకు అంచనా వేయలేకపోయారు..? . ఇప్పుడు ఆక్సిజన్ లేక ప్రాణాలు పోగొట్టుకున్న వారి కుటుంబాలకు ఎవరు సమాధానం చెబుతారు..? వైద్యం అందక ఆస్పత్రి మెట్ల మీదనో? ఫుట్ పాత్‌ల మీదనో చనిపోతున్న వారి దుస్థితికి బాధ్యత ఎవరు తీసుకుంటారు..? అటు వైరస్ భయంతో.. ఇటు కాలే కడుపు భయంతో నలిగిపోతున్న మధ్య తరగతి ప్రజలకు ఎవరు ధైర్యం చెబుతారు?? ఆలికి అన్నంపెట్టి, ఊరికి ఉపకారం చేసినట్లు ప్రచారం చేసుకోవడమే కాదు.. ప్రజలకు చెందాల్సిన.. దక్కాల్సిన ప్రయోజనాలను కూడా ప్రచారం కూడా వాడేసుకున్న పాలకులు ఇప్పుడు కళ్ల ముందు కనిపిస్తున్నారు. ఏ దేశం అయినా ముందుగా సొంత ప్రజల గురించి ఆలోచిస్తుంది. అమెరికా అయినా ఆఫ్రికా అయినా అదే చేస్తుంది. ఎందుకంటే? ఆ దేశ పౌరులు బాగుంటేనే దేశం బాగుంటుంది. అందుకే అమెరికా.. తమ దేశ పౌరుల కోసమే .. యుద్ధ ప్రాతిపదికన వ్యాక్సిన్ వేస్తోంది. పెద్దన్న పాత్ర పోషిస్తున్నప్పటికీ? వాళ్ల ప్రజలకు ఆపేసి.. ఇతర దేశాలకు పంపలేదు. కానీ ఇండియా లాంటి దేశం? టీకాలను ఇతర దేశాలకు పంపిణీ చేసింది. రెండు డోసులు టీకాలు వేసుకున్న భారతీయులు.. పట్టుమని రెండు కోట్ల మంది కూడా లేరంటే అది పాలకులు ప్రజలపై చూపిస్తున్న వివక్ష కాదా..? అదే సమయంలో.. విదేశాలకు పదిహేను కోట్లకుపైగా టీకా డోన్‌లు అమ్మకానికి పెట్టారు. కొన్ని ప్రచారం కోసం ఉచితంగా పంపించారు. కెనడాలాంటి దేశాల్లో టీకాలు ఇచ్చినందుకు ఫ్లెక్సీలు పెట్టారంటూ ప్రచారం చేసుకున్నారు. అది మంచిదే .. మరిఇండియాలో అదే టీకాల్లేక



విలవిల్లాడుతున్న జనం కళ్ల ముందు కనిపిస్తున్నారు. మరి ఇక్కడేం ఫ్లెక్సీలు పెట్టాలి..?. ఏ దేశ ప్రజల నుంచి పన్నుల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారో? వారికి చేస్తున్న సాయం పిసరంత. అయినప్పటికీ.. తాము ఎంతో చేస్తున్నామని చెప్పుకుంటూ? వారికి తీరని అన్యాయం చేస్తున్నారు. అది టీకా విషయంలోనూ మరోసారి బయటపడింది. కనీసం ఇప్పుడు టీకాలను కూడా ప్రజలకు ఉచితంగా ఇచ్చే ఆలోచన చేయడం లేదు. నలభై ఐదేళ్లు పైబడిన వారికి ఒక్క డోస్ టీకా వేసి.. రెండో డోస్ కోసం ముప్పుతిప్పలు పెడుతున్న ప్రభుత్వం వచ్చే నెల ఒకటో తేదీ నుంచి అందరూ కొనుక్కోవాలని తేల్చేసింది. ధర కూడా.. రూ. ఆరు వందలకుపైగానే నిర్ణయించింది. అంటే ఆది నష్టం.. అంత్య నష్టం మొత్తం ప్రజలకే. మధ్యలో పాలకులకు నిలువుదోపిడీలు సమర్పించుకోవాల్సిం?. దాహమేసినప్పుడు బావి తవ్వుకునే ప్రయత్నాలు..! కరోనా సెకండ్ వేవ్ వస్తుందని? బ్రిటన్‌లో మ్యూటేషన్ల కలకలం బయలుదేరినప్పుడే అందరూ అంచనా వేశారు. కానీ భారత ప్రభుత్వం మాత్రం కనీసం జాగ్రత్తలు తీసుకోలేదు. యుద్ధ ప్రాతిపదికన ప్రజలందరికీ టీకాలు వేయాల్సిన జాగ్రత్తలు తీసుకోలేదు. ప్రాణాలకు మీదకు వస్తే కాపాడే ఆక్సిజన్‌ను రిజర్వ్ చేసుకోవాలను కోలేదు. ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టలేదు. ఆశ్చర్యమనిపించవచ్చు కానీ.. టీకాలే కాదు.. ఆక్సిజన్‌ను కూడా.. భారత్ కరోనా ఏడాది రెట్టింపు ఎగుమతి చేసింది. కానీ భారత ప్రజలకు రిజర్వ్ చేయలేదు. ఫలితంగా ఇప్పుడు ఆక్సిజన్ సంక్షోభం ఏర్పడింది. పారిశ్రామిక అవసరాలకు పంపిణీ నిలిపివేసి..ప్రజలకు ప్రాణవాయువు అందించాల్సి వచ్చింది. రాష్ట్రాల మధ్య చిచ్చుకు కారణం అవుతోంది. ఇంతా చేసి.. ఇప్పుడు? విదేశీ వ్యాక్సిన్లకు పర్మిషన్ ఇస్తాం.. టాక్సులేకుండా చేస్తామని కబుర్లు చెబుతున్నారు. కానీ అవి అందుబాటులోకి వచ్చేదెప్పుడు..? వాటిని రెండు డోసులు తీసుకుని ప్రజలు రక్షణ పొందేది ఎప్పుడు..? కరోనా కట్టడిలో ప్రపంచం అంతా ఇండియా వైపు చూస్తుందని? ఢిల్లీ పాలకులు.. మావైపు చూస్తోందని రాష్ట్రాల పాలకులు? ఓ రేంజ్‌లో డప్పు కొట్టారు. ఇప్పుడు పరిస్థితి పనిగలవాడు పందిరేస్తే పిచ్చుకలు వాలగానే పడిపోయినట్లుగా అయింది. ప్రపంచం మొత్తం ఇండియా వైపు చూస్తోంది. రాష్ట్రాల వైపుచూస్తున్నారు. మహమ్మారిని ఇంతతేలిగ్గా తీసుకుని ప్రజలను వైరస్‌కు వదిలేశారేమిటా అని చూసన్తున్నారు. సెకండ్ వేవ్ వస్తుందని? వైద్య నిపుణులందరూ హెచ్చరిస్తున్నా.. రానే రాదన్నట్లుగా.. విదేశాలకు ఆక్సిజన్, టీకాలు అమ్మేసిన వైనాన్ని కథలుకథలుగా చెప్పుకుంటున్నారు. ప్రపంచంలోని ఏ దేశ పాలకులు ఆలోచన చేయని విధంగా ప్రజలకు వేసే టీకాలకు ఖరీదు కడుతున్న వైనం చెప్పుకుంటున్నారు. దేశ ప్రజలకు నీతులు చెప్పడానికి పాలకులు చాలా ముందు ఉంటారు. లేకపోతే లాక్‌డౌన్ విధించాల్సి వస్తుందని టీవీ తెర మీదకు వచ్చి గడుసుగానే హెచ్చరికలు చేసస్తాంటారు. కానీ.. ప్రజలు బయటకు రాకుండా.. జీవితాల్ని గడపలేనంతగా దేశాన్ని ఇంకా అభివృద్ధి చేయలేదని మాత్రం గుర్తించలేరు. ఇంట్లో ఉండి.. సంపాదించుకునేంత స్థాయిలో దేశ ప్రజల్లో రెండు, మూడు శాతం కూడా ఎదగలేదని ఆలోచించరు.

## విలవిలలాడుతున్న ధాకరే, కేజ్రీవాల్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 24, :కరోనావైరస్ దేశవ్యాప్తంగా విజృంభిస్తుంది. ప్రధానంగా మహారాష్ట్ర, ఢిల్లీల్లో ఈ వైరస్ తీవ్రత ఎక్కువగా ఉంది. కేంద్ర ప్రభుత్వం నుంచి సాయం కావాలని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కోరుతున్నా ప్రభుత్వం పెద్దగా పట్టించుకోవడం లేదు. రెండు చోట్ల బీజేపీయేతర ప్రభుత్వాలు ఉండటమే దీనికి కారణమంటున్నారు. ఆక్సిజన్, రెమిడెసివర్ మందుల కొరత తీవ్రంగా ఉందని పదే పదే ముఖ్యమంత్రులు విజ్ఞప్తులు చేస్తున్నా కేంద్రం నుంచి స్పందన అంతంత మాత్రంగానే ఉంది.దేశ వ్యాప్తంగా కరోనా కేసులు పెరిగిపోతున్నాయి. రోజుకు మూడు లక్షల కేసులు నమోదవుతున్నాయి. అత్యధికంగా మహారాష్ట్రలో రోజుకు అరవై వేలకు పైగానే కేసులు నమోదవుతున్నాయి. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాక్రే చివరకు రాష్ట్రంలో లాక్ డౌన్ విధించారు. మహారాష్ట్ర ఆర్థికంగా విలవిలలాడుతున్నా కేంద్రం నుంచి సహకారం లభించడం లేదని ఉద్ధవ్ థాక్రే ఆరోపిస్తున్నారు. ప్రభుత్వానికి కేంద్రం నుంచి సహకారం లేదన్న అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.మహారాష్ట్రలో కాంగ్రెస్, ఎన్సీపీ, శివసేన సంకీర్ణ ప్రభుత్వం కొనసాగుతుంది. దీనిని అస్థిర పర్చేందుకు ప్రయత్నించి బీజేపీ విఫలమయింది. అయితే పాలనాపరంగా ఇబ్బంది పెట్టాలన్న యోచనతోనే కేంద్ర ప్రభుత్వం సహకరించడం లేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి. కనీసం తమకు కావాల్సిన వైద్య సదుపాయాలను కల్పించడం కోసం కూడా కేంద్ర ప్రభుత్వం సహకరించడం లేదని ఆయన తీవ్రంగా ఆరోపిస్తున్నారు.మరోవైపు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పరిస్థితి కూడా అంతే. ఢిల్లీలో కూడా కేసుల విపరీతంగా పెరుగుతున్నాయి. దీంతో కేజ్రీవాల్ కూడా లాక్ డౌన్ విధించారు. ఆక్సిజన్ కొరత, పడకల కొరత ఉందని చెబుతున్నా కేంద్రం నుంచి సహకారం లేదని కేజ్రీవాల్ విమర్శిస్తున్నారు. ఇద్దరు తమ మాట కాదని లాక్ డౌన్ విధించినందుకే కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం కొరవడిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

### బెంగాల్ లో హంగ్ అవకాశాలు

కోల్ కత్తా, ఏప్రిల్ 24, :శ్చిమ బెంగాల్ ఎన్నికలు ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయి. దశల వారీ పోలింగ్ తో నేతల మధ్య మాటల యుద్ధం కూడా పెరుగుతుంది. అయితే మహారాష్ట్ర తరహాలో పశ్చిమ బెంగాల్ లోనూ తాము కింగ్ మేకర్ అవుతామని కాంగ్రెస్, వామపక్షాలు భావిస్తున్నాయి. ఖచ్చితంగా ఎన్నికల ఫలితాల అనంతరం తమ అవసరం ఇతర పార్టీలకు ఏర్పడుతుందన్న విశ్వాసంలో కాంగ్రెస్, కమ్యునిస్టు పార్టీలున్నాయి.పశ్చిమ బెంగాల్ లో ఒకప్పుడు కమ్యునిస్టులు దశాబ్దకాలం ఏలారు. ఇప్పటికీ బలమైన ఓటు బ్యాంకు ఉంది. మమత బెనర్జీ దెబ్బకు పదేళ్ల నుంచి క్యాడర్ చెల్లాచెదురయింది. అయితే ఇప్పుడిప్పుడే మళ్లీ క్యాడర్ లో ఉత్సాహం కన్పిస్తుంది. బీజేపీ బలపడటం ఇష్టం లేని క్యాడర్ కమ్యునిస్టులకు మద్దతుగా నిలిచేందుకు పోరాటం చేస్తున్నా?. దీనికితోడు ఐఎస్ఎఫ్ తో జట్టు కట్టడం తమకు లాభిస్తుందని వామపక్షాలు భావిస్తున్నాయి.పశ్చిమ బెంగాల్ లో వామపక్ష పార్టీలు 171 సీట్లలో పోటీ ?స్తున్నాయి. కాంగ్రెస్ 91 స్థానాల్లో బరిలోకి దిగింది. ఇక మతతత్వ పార్టీగా ముద్రపడిన ఇండియన్ సెక్యురల్ ఫ్రంట్ 26 సీట్లలో పోటీ చేస్తుంది. ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్ ను ముస్లిం మతపెద్ద అబ్బాస్ సిద్ధిఖీ స్థాపించారు. దీంతో ముస్లిం సామాజికవర్గం ఓట్లు ఈ కూటమికి పడతాయని పెద్ద ఆశలు పెట్టుకున్నాయి. గతంలో ముస్లింలు అత్యధికంగా తృణమూల్ కాంగ్రెస్ కు మద్దతిచ్చేవారుఈసారి ఖచ్చితంగా తమవైపై నిలుస్తారని కాంగ్రెస్ కూటమి విశ్వసిస్తుంది.

## ట్రంప్ తరహాలో మోడీ




న్యూఢిల్లీ, ఏప్రిల్ 24, :కరోనా మహమ్మారి తొలిదశలో అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యవహరించిన తరహాలోనే ప్రస్తుత భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యవహరిస్తున్నారన్న కామెంట్స్ బాగా వినపడుతున్నాయి. రాష్ట్రాలకు ఎలాంటి అధికారాలు ఇవ్వకుండా పూర్తి స్థాయిలో కేంద్ర ప్రభుత్వం కరోనాపై పెత్తనం చేయడం, ఆర్థిక భారాన్ని రాష్ట్రాలపై మోపడాన్ని విపక్షాలు తప్పుపడుతున్నాయి. ఇప్పటికే అనేక రాష్ట్రాలుమోదీ ప్రభుత్వంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి.ట్రంప్ కూడా అమెరికాలో నాటి గవర్నర్లకు ఎలాంటి అధికారాలు ఇవ్వలేదు. కరోనా మరణాలు, కేసులు తీవ్రమవుతున్నా గవర్నర్ లు లాక్ డౌన్ పెట్టాలని సిఫార్సు చేసినా ట్రంప్ పట్టించుకోలేదు. అదే తరహాలో మోదీ కూడా లాక్ డౌన్ చివరి అస్త్రమని చెబుతున్నారు. ఆర్థిక పరిస్థితి దెబ్బతినకుండా ఉండేందుకు ప్రజలనే చైతన్య వంతులనుచేయాలని కబుర్లు చెబుతున్నారు. దీనికి తోడు కోవిడ్ వ్యాక్సిన్ భారం కూడా రాష్ట్రాలపై మోదీ మోపారు.నిజానికి తొలి దశలో రాష్ట్రాలకు మోదీ అండగా నిలిచారు. వివిధ ప్యాకేజీలను ప్రకటించారు. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుందని భావించి ఆ దిశగా కొన్ని చర్యలు చేపట్టారు. పూర్తి స్థాయిలో రాష్ట్రాలకు అవి ఊరట కల్గించకపోయినా మూడు నెలల పాటు రాష్ట్రాలు నెట్టుకొచ్చాయి. అప్పులు చేసి మరీ తమ పాలనను సాగించాయి. కానీ సెకండ్ వేవ్ ఉధృతమవుతున్న దశలో మోదీ పూర్తిగా రాష్ట్రాలను గాలికి వదిలేశారంటున్నారు.పీఎం కేర్ ఫండ్స్ కు పెద్దయెత్తున తొలి దశలో విరాళాలు వచ్చాయి. వాటిని కోవిడ్ వ్యాక్సిన్ కోసం వినియోగించాలని అనేక రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. కానీ మోదీ మాత్రం అవేమీ పట్టించుకోవడం లేదు. కరోనా నియంత్రణ, వ్యాక్సినేషన్ బాధ్యతను రాష్ట్రాలపైనే మోపారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తి కావడంతో మోదీ పూర్తిగా నియంతృత్వ ధోరణిని వ్యవహరిస్తున్నారన్న విమర్శలు విన్పిస్తున్నాయి. అదే పద్ధతి కొనసాగిస్తే అమెరికాలో ట్రంప్ కు పట్టిన గతే మోదీకి పడుతుందని విపక్షాలు హెచ్చరిస్తున్నాయి.

## ఒక్కొక్కరు దూరమవుతున్నారు

అగర్తలా, ఏప్రిల్ 24, :భారతీయ జనతా పార్టీకి భవిష్యత్ అంతా గడ్డుకాలంగానే కన్పిస్తుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఏ వర్గాన్ని సంతృప్తిపర్చకపోగా తీవ్ర అసంతృప్తిని మిగులుస్తున్నాయి. దేశ వ్యాప్తంగా బీజేపీ వ్యతిరేకత కన్పిస్తుందంటున్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ప్రభావం ఉంటుందని చెబుతున్నారు. ఇక రాష్ట్రాల్లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గుజరాత్ లో మినహా బీజేపీ ఎక్కడా పెద్దగా ప్రభావం చూపలేదు.దీనికి ప్రధాన కారణం మోదీ తీసుకుంటున్న మొండి నిర్ణయాలేనని చెబుతున్నారు. కరోనా కష్టకాలంలోనూ ఉపాధి లేక అవస్థలు పడ్డారు. వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అయినా ఏమాత్రం మోదీ ప్రభుత్వానికి కనికరం లేదు. పెట్రోల్ ధరలు పెంచడంతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగాయి. ఎరువుల ధరలు పెరగడం కూడా భవిష?యత్ లో ధాన్యం ధర పెరుగుదలకు కారణమవుతుందంటున్నారు.రైతుల నుంచి ఉద్యోగ, కార్మిక వర్గాలేవీ మోదీ ప్రభుత్వానికి సానుకూలంగా లేవు. ఇటీవల జరిగిన పంజాబ్ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీజేపీ చావుదెబ్బ తినింది. కానీ మోదీ ప్రభుత్వం ఏ మాత్రం వెనకడుగు వేయడం లేదు. రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్నా వారిని పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరిస్తుండటంతో కార్మిక, ఉద్యోగ సంఘాలు మోదీ ప్రభుత్వంపై మండి పడుతున్నాయి.ఇటీవల త్రిపుర గిరిజన మండలి ఎన్నికల్లోనూ బీజేపీ కూటమి దెబ్బతినింది. త్రిపురలో అధికారంలో ఉన్నప్పటికీ గిరిజన మండలి ఎన్నికల్లో ఆధిక్యత సాధించలేకపోయింది. 2018 ఎన్నికల్లో 18 నియోజకవర్గాల్లో బీజేపీ కూటమి విజయం సాధించింది. కానీ ఈసారి పట్టును నిలుపుకోలేకపోయింది. దీనికి ప్రధాన కారణం మోదీ ప్రభుత్వ నిర్ణయాలేనంటున్నారు. అన్ని వర్గాలు క్రమంగా కమలం పార్టీకి దూరమవుతున్నాయనడానికి ఇదే నిదర్శనం.



# వకీల్ సాబ్ రాగానే జనసేనను మరిచారు!




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ జనసేన పార్టీని స్థాపించి రాజకీయాల్లో కొనసాగుతున్న సంగతి తెలిసినదే. రాజకీయాలకు అవసరం మేర ప్రాధాన్యతనిస్తూనే సినిమాల్లో కథానాయకుడిగా కొనసాగుతున్నారు. తాను ఇకపై పూర్తిగా రాజకీయాల్లోనే కొనసాగుతానని ప్రకటించినా పార్టీని కాపాడుకోవడం కోసం తిరిగి సినిమాల్లో నటించి ఆర్జించాల్సి వస్తోందని తెలిపారు. దానికోసమే వరసగా బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు సంతకాలు చేశారు. భారీ పారితోషికాలు అందుకుని దానిని పార్టీ ఫండ్ కోసం జమ చేస్తున్నారు. పవన్ ఆలోచనను అభిమానులు అర్థం చేసుకున్నారు. ఇటీవలే పవన్ కంబ్యాక్ మూవీ వకీల్ సాబ్ రిలీజైంది. ఆ సినిమాని బ్లాక్ బస్టర్ హిట్ చేసేందుకు పవన్ అభిమానులు ఇంతటి క్రైసిస్ లోనూ థియేటర్లకు వచ్చారు. తమ ఫేవరెట్ సినిమాని బ్లాక్ బస్టర్ చేసి పవనిజం అంటే ఏమిటో మరోమారు చూపించారు. ఇకపైనా పవన్ నటిస్తున్న భారీ సినిమాలు రిలీజ్ కి రానున్నాయి. వాటిని బ్లాక్ బస్టర్లుగా మలిచేందుకు అభిమానులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. ఇక పవన్ ఒకసారి ముఖానికి రంగేసుకుని ఇటు రాగానే అందరి దృష్టి ఇటువైపే ఉంది. వకీల్ సాబ్ రాగానే జనసేనని అంతా మర్చిపోయారని ఇండస్ట్రీలో హాట్ కామెంట్స్ వినిపిస్తున్నాయి. కరోనా కల్లోలంలోనూ వకీల్ సాబ్ జనాల్ని థియేటర్లకు రప్పించిందంటే అది పవర్ స్టార్ మానియా. అందుకే అతడు రాజకీయాల్లో ఉన్నా సినిమాల్లో కొనసాగాలని కోరుకుంటున్నారు అభిమానులు. జనసేనను ముందుకు నడిపిస్తూనే సినిమాల్లోనూ నటించాలని పవన్ బలంగా నిర్ణయించుకున్నారు. పవన్ తదుపరి క్రిష్ దర్శకత్వంలోని హరిహర వీరమల్లు చిత్రంలో నటిస్తున్నారు. దీంతో పాటు సురేందర్ రెడ్డి– హరీష్ శంకర్ సహా ఇతర దర్శకులతోనూ సినిమాలు చేయనున్నారు.

# క్రియేటివ్ డైరెక్టర్ తో దగ్గుబాటి వారసుడి లాంఛింగ్..?



ప్రముఖ నిర్మాత దగ్గుబాటి సురేష్ బాబు పెద్ద కొడుకు రానా హీరోగా ఇండస్ట్రీలో అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇదే క్రమంలో సురేష్ బాబు చిన్న కొడుకు అభిరామ్ ని హీరోగా లాంఛ్ చేయడానికి ఎప్పటి నుంచో ప్రయత్నాలు జరుగుతున్నాయి. అప్పట్లో సీనియర్ దర్శకుడు వంశీ చేతుల మీదుగా దగ్గుబాటి వారసుడిని పరిచయం చేయబోతున్నారని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత 'పెళ్లి చూపులు' డైరెక్టర్ తరుణ్ భాస్కర్ తో అభిరామ్ లాంచింగ్ ఉంటుందని టాక్ నడిచింది. అలానే విభిన్న చిత్రాల దర్శకుడు రవిబాబుతో అభిరామ్ డెబ్యూ మూవీ చేస్తారని రూమర్స్ వచ్చాయి. అయితే ఇంతవరకు నటవారసుడి ఎంట్రీపై సరైన క్లారిటీ రాలేదు. ఈ నేపథ్యంలో రానా తమ్ముడు అభిరామ్ లాంఛింగ్ కి అంతా సెట్ అయిపోయిందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. క్రియేటివ్ డైరెక్టర్ తేజ చేతుల మీదుగా అభిరామ్ ని ఇంట్రడ్యూస్ చేయబోతున్నారని రామానాయుడు స్టూడియో వర్గాలు చెబుతున్నాయి. వర్సటైల్ దర్శకుడు తేజ ఇప్పటివరకు ఉదయ్ కిరణ్ – నితిన్ – సదా – అనిత – రీమాసేన్ – ఆది పినిశెట్టి – నవదీప్ – ప్రిన్స్ వంటి ఎందరినో ఇండస్ట్రీకి పరిచయం చేశాడు. అలానే సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్ లో రానా దగ్గుబాటి హీరోగా 'నేనే రాజు నేనే మంత్రి' వంటి సక్సెస్ ఫుల్ చిత్రాన్ని తెరకెక్కించాడు. ఈ క్రమంలో తేజ ఇప్పుడు సురేశ్ బాబు చిన్న కొడుకుని హీరోగా లాంచ్ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఇందులో నిజానిజాలు తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు ఆగాల్సిందే.

# పవన్ తో మహేష్ డైరెక్టర్ సినిమా..?



టాలీవుడ్ స్టార్ హీరోలందరితో సినిమాలు తీసిన స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సినిమా చేయాలనే కోరికను నెరవేర్చుకున్నారు. పవన్ కంబ్యాక్ మూవీ 'వకీల్ సాబ్' ను నిర్మించి మంచి భారీ విజయం అందుకున్నాడు. ఈ నేపథ్యంలో తన బ్యానర్ లో పవన్ తో మరో సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ తెచ్చుకున్నారని ఈ మధ్య వార్తలు వస్తున్నాయి. మంచి కథతో డైరెక్టర్ తో కలుస్తానని చెప్పి హీరోకి అడ్వాన్స్ కూడా అందజేశారనే టాక్ వినిపిస్తోంది. దీంతో ప్రస్తుతం సరైన దర్శకుడి కోసం వెతుకుతున్న దిల్ రాజు.. డైరెక్టర్ వంశీ పైడిపల్లి కి ఈ బాధ్యత అప్పగించారట. దిల్ రాజు బ్యానర్ లో 'మున్నా' సినిమాతో దర్శకుడిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన వంశీ పైడిపల్లి.. ఆ తర్వాత 'బృందావనం' 'ఎవడు' 'మహర్షి' వంటి సినిమాలను అదే ప్రొడక్షన్ హౌస్ లో తెరకెక్కించాడు. అయితే నేషనల్ అవార్డ్ సాధించిన 'మహర్షి' సినిమా తర్వాత ప్రాజెక్ట్ ఎంటనేది ఇప్పటి వరకు క్లారిటీ లేదు. దిల్ రాజు బ్యానర్ లోనే ఓ సినిమా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాడని ఆ మధ్య వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు పవన్ కళ్యాణ్ సినిమాని డైరెక్ట్ చేసే అవకాశం వంశీ పైడిపల్లి కి ఇచ్చారని టాక్ నడుస్తోంది. ఇప్పటికే ఈ విషయంపై దిల్ రాజు – వంశీ పైడిపల్లి ఇద్దరూ పవన్ ని కలిసొచ్చారని తెలుస్తోంది. 'వకీల్ సాబ్' ని తన కాంపౌండ్ లోని వేణు శ్రీరామ్ అప్పగించిన దిల్ రాజు.. పవన్ తో చేయబోయే రెండో సినిమాని వంశీ చేతిలో పెట్టాడో లేదో తెలియాలంటే ఇంకొన్నాళ్లు ఆగాల్సిందే.

# ప్రగ్య లైఫ్ లో ఊహించని ఆ మలుపు



ప్రగ్య జైశ్వాల్ నిరంతర ఇన్ స్టా ట్రీట్ ఫ్యాన్స్ లో హాట్ టాపిక్. వరుస బికినీ షూట్లు.. మ్యాగజైన్ షూట్లతో విరుచుకుపడడం ప్రగ్య ప్రత్యేకత. ఇటీవల స్పోర్ట్స్ బ్రాండ్స్ కి ప్రమోషన్ చేసింది. ఇక యోగా జిమ్మింగ్ వీడియోలతోనూ ప్రగ్య తన అభిమానులకు టచ్ లో ఉంది. తాజాగా ప్రగ్య మరో స్పెషల్ ఫోటోషూట్ ని షేర్ చేసింది. నేవీ బ్లూ డెనిమ్ జీన్స్ .. వంగ పువ్వు రంగు టీషర్ట్ ధరించి ప్రగ్య స్టైలిష్ గా ఫోజిచ్చింది. సింపుల్ గా కనిపిస్తున్నా స్టైలిష్ లుక్ తో ప్రగ్య జైశ్వాల్ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఫోటో అభిమానుల్లో వైరల్ గా మారింది. టాలీవుడ్ లో పెద్ద కెరీర్ కోసం ఎంతో ఓపిగ్గా వేచి చూసిన ఈ భామకు ఇటీవలే మంచి బ్రేక్ లభిస్తోంది. బాలీవుడ్ లో సల్మాన్ భాయ్ సరసన అవకాశం అందుకుంది. ఇటు తెలుగులోనూ పవన్ కల్యాణ్ చిత్రంలో నటిస్తోందన్న ప్రచారం ఉంది. చాలా కాలం వేచి చూసినందుకైనా ఈ సారి అకాశాల్ని సద్వినియోగం చేసుకుంటుందనే భావిద్దాం.

# ఒక్క సినిమాతో హైట్ బ్యూటీకి చేతినిండా పనులు..!



'జాతిరత్నాలు' సినిమాతో టాలీవుడ్ లో హీరోయిన్ గా అడుగుపెట్టింది పొడుగుకాళ్ళ సుందరి ఫరియా అబ్దుల్లా. 'చిట్టి' పాత్రలో నటించిన ఈ బ్యూటీ తన స్క్రీన్ ప్రెజన్స్ – క్యూట్ ఎక్స్ ప్రెషన్ తో తొలి సినిమాతోనే కుర్రకారుని తనవైపు తిప్పుకుంది. ఈ సినిమా రిలీజ్ అవ్వకముందే తన హైట్ తో 'ఈవిడేంటి.. నా కంటే పొడుగుంది' అని యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ను ఆశ్చర్యపరిచి ఒక్కసారిగా ఫేమస్ అయిపోయింది. ఇక ఫస్ట్ మూవీతోనే భారీ సక్సెస్ అందుకున్న ఫరియా.. ఇప్పుడు ఫిలిం సర్కిల్స్ లో హాట్ టాపిక్ గా మారిపోయింది. హైదరాబాద్ కు చెందిన తెలుగమ్మాయి అయిన ఫారియా దాదాపు ఏడేళ్లు థియేటర్ ఆర్టిస్ట్ గా వర్క్ చేసి 'నక్షత్ర' అనే వెబ్ సిరీస్ లో నటించింది. ఈ క్రమంలో డైరెక్టర్ నాగ్ అశ్విన్ దృష్టిలో పడి 'జాతిరత్నాలు' సినిమాలో అవకాశం దక్కించుకుంది. ఈ సినిమా విజయంతో క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. ఇప్పటికే పలు పెద్ద నిర్మాణ సంస్థలు అమ్మడితో సంప్రదింపులు జరుపుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఒక్క సినిమా దెబ్బకి ఈ బ్యూటీకి ఇప్పుడు చేతి నిండా పనులు వచ్చి పడుతున్నాయని తెలుస్తోంది. కరోనా టైమ్ లో కూడా షాప్ ఓపెనింగ్స్ అంటూ ఫరియా బిజీబిజీగా గడుపుతోంది. ఒక్కో షాప్ ఓపెనింగ్ కి దాదాపుగా 15 లక్షల వరకు ఈ బ్యూటీ ఛార్జ్ చేస్తోందని టాలీవుడ్ కాస్టింగ్ ఏజెంట్స్ చెబుతున్నారు. ప్రస్తుతానికి తదుపరి ప్రాజెక్ట్ గురించి అధికారిక ప్రకటన రాకున్నా ఇప్పుడు ఇండస్ట్రీలో ఫరియాకి ఫుల్ క్రేజ్ ఉందనే విషయం వాస్తవం. ఈ హైట్ బ్యూటీకి సరైన సినిమాలు రెండు పడితే టాలీవుడ్ లో పాగా వేసే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో ముద్దుగుమ్మకు ఎలాంటి ఆఫర్స్ వస్తాయో చూద్దాం.

## ఆరేంజ్ రంగులో నారింజ పండులా ఊరిస్తోందిగా.. వయ్యారి!



టాలీవుడ్ ప్రేక్షకులకు నోరా ఫతేహి అంటే బాగానే సుపరిచితం. ఎందుకంటే టాలీవుడ్ లో చాలా స్పెషల్ నెంబర్స్ లో ఐటమ్ భామగా ఓ రేంజిలో క్రేజ్ దక్కించుకుంది. తెలుగులో టెంపర్ సినిమాతో మొదలైన నోరా ప్రస్థానం.. ఆ తర్వాత బాహుబలిలో మనోహరి ఊపిరిలో నెమలి కిక్–2లో టైటిల్ సాంగ్ ఇలా చాలా సినిమాల్లో ఐటమ్ సాంగ్స్ చేసి అదిరిపోయే ఫేమ్ సొంతం చేసుకుంది. కేవలం తెలుగు మాత్రమే కాదు. బాలీవుడ్ ఇండస్ట్రీలో కూడా నోరా తన వయ్యారాలతో సత్తా చాటుతోంది. ఈ అందమైన మొరాకో సుందరి.. అటు ప్రైవేట్ ఆల్బమ్స్ తో పాటు బాలీవుడ్ మూవీస్ స్పెషల్ సాంగ్స్ ఇలా దొరికిన ప్రతి అవకాశాన్ని బాగానే చేజిక్కించుకుంటుంది. ఇటీవలే 'చోడ్ దేంగే' అనే ప్రైవేట్ ఆల్బమ్ లో ఆడిపాడిన నోరా.. సోషల్ మీడియాలో ఎంత యాక్టీవ్ అనేది అందరికి తెలిసిందే. నిజానికి సోషల్ మీడియాను ఎలా వాడుకోవాలో అమ్మడికి బాగా తెలుసు. అందుకే దాదాపు రెండు కోట్లకు పైగా ఫాలోయింగ్ వెనకేసుకుంది. తాజాగా ఈ వయ్యారి ఇన్స్టాగ్రామ్ వేదికగా న్యూ ఫోటోస్ షేర్ చేసింది. ఈ ఫోటోలలో అమ్మడు ఆరేంజ్ కలర్ స్టైలిష్ హార్ గ్లాస్ ఫిగర్ తో మోడరన్ డ్రెస్సులో పర్ఫెక్ట్ గా మురిపిస్తుందని చెప్పవచ్చు. ఆరెంజ్ స్లీవ్ డ్రెస్సులో పర్ఫెక్ట్ శరీరాకృతితో అమ్మడు నెటిజన్లను అభిమానులను ఆకట్టుకుంటుంది. ఆ నారింజ రంగు దుస్తులలో నారింజ పండులాంటి నోరా అందం రెట్టింపు అవుతోంది. ప్రస్తుతం అమ్మడు "భుజ్ : ది ప్రైడ్ ఆఫ్ ఇండియా" అనే సినిమాలో నటిస్తోంది.



## 11ఏళ్ల తర్వాత ఎన్టీఆర్ హీరోయిన్ రీఎంట్రీ..!

టాలీవుడ్ ఇండస్ట్రీలో టాలెంటెడ్ హీరోయిన్స్ ఎంతమంది ఉన్నా యాక్టింగ్ తో పాటు వేరే టాలెంట్ ప్రూవ్ చేసుకునేవారు చాలా తక్కువ. కానీ వేరే భాష నుండి వచ్చి టాలీవుడ్ ఇండస్ట్రీలో పదేళ్లక్రితమే చక్రం తిప్పిన హీరోయిన్ మమత మోహన్ దాస్. తెలుగు ఇండస్ట్రీకి ఈ భామ హీరోయిన్ కంటే ముందు సింగర్ గా పరిచయమైంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన రాఖీ సినిమా టైటిల్ సాంగ్ పాడిన మమత.. అదే ఎన్టీఆర్ నటించిన యమదొంగ సినిమాతో యాక్ట్రెస్ గా కెరీర్ ప్రారంభించింది. ఆ తర్వాత ఆకలేస్తే అన్నం పెడతా.. అంటూ మెగాస్టార్ సినిమాలో కూడా సూపర్ హిట్ స్పెషల్ సాంగ్ పాడింది. తెలుగులో సింగర్ గా సక్సెస్ అయింది కానీ నటిగా సక్సెస్ కాలేకపోయింది. తెలుగులో యమదొంగ తర్వాత వెంకీతో చింతకాయల రవి కింగ్ నాగ్ తో కేడి సినిమాలు చేసింది కానీ ఏ సినిమా కూడా పెద్దగా గుర్తింపు తీసుకురాలేదు. ఆ తర్వాత అమ్మడు మళ్లీ తెలుగులో కనిపించలేదు. అదిగాక ఆమె లైఫ్ లోనే పెద్ద ప్రమాదాన్ని జయించింది. అదే క్యాన్సర్. అనంతరం మళ్లీ సినిమాలు ప్రారంభించింది. కానీ ఈసారి తమిళ మలయాళం వరకే అంకితమైంది. అయితే ఇప్పుడు మళ్లీ మమత తెలుగులో రీఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం మమత 'లాల్ భాగ్' అనే త్రిభాషా చిత్రంలో నటిస్తుంది. ప్రశాంత్ మురళీ పద్మనాభన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా తెలుగు తమిళ మలయాళం భాషల్లో విడుదల కాబోతుంది. థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా కథ సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీ చుట్టూ తిరుగుతుందని టాక్. ఈ ఏడాది సెకండ్ హాఫ్ లో సినిమా థియేట్రికల్ రిలీజ్ అవుతుందని సమాచారం. చూడాలి మరి దాదాపు 11ఏళ్ల తర్వాత మమత తెలుగులో సందడి చేయనుంది.


పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
ఆశయాలు
ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

1. మహిళలందరికీ అన్ని రంగాలలో జనాభా ప్రాతిపదికన 50% రిజర్వేషన్స్ కల్పించుట.
2. మీరెంత జనాభా ఉంటే మీకు అంతే రిజర్వేషన్ అనే నినాదంతో జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు చట్టపరమైన రిజర్వేషన్స్ కల్పించుట.
3 చట్టపరమైన రిజర్వేషన్స్ అమలుకు నోడల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయుట.
4. ప్రైవేట్ రంగంలో నడిచే అన్ని సంస్థలలో రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయుట, వాటి వివరాలను సంస్థ నోటీస్ బోర్డులలో పెట్టి సమాచార హక్కు చట్టం (RTI ACT) పరిధిలో ఉంచుట.
5. కులనిర్మూలనలో భాగంగా జనాభా గణనలో "సమతాకులం" అనే పేరు మీద ఒక కొత్త కులాన్ని చేర్చి, వారికి ఆర్థిక, సామాజిక రంగాలలో ప్రాధాన్యతను ఇస్తూ, కులాంతర వివాహం చేసుకున్నవారికి ప్రాణ, ఆస్తి, సామాజిక రక్షణ కల్పించడానికి బాధ్యత వహించడం. కులనిర్మూలన కోసం "సమతా కులమే" ఏకైక కులంగా ఉంచుట.
6. నిరుద్యోగ నిర్మూలన కొరకు 7వ తరగతి నుండి పిజి చేసిన ప్రతి నిరుద్యోగులకు వారికి ఇష్టమైన ఉద్యోగ, వ్యాపార రంగాలలో స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అవకాశాలను కల్పించుట.
7. అన్ని ప్రభుత్వ పాఠశాలలను, రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చి, అందరికి ఉచిత నిర్బంధ విద్యను అందించుట.
8 రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను ముందుగానే ప్రకటిస్తూ, విపత్కర పరిస్థితుల్లో కౌలు రైతు / రైతుకు నష్టపరిహారం చెల్లించుట.
9. భూమి లేని రైతులందరికి నాలుగు ఎకరాల భూమి ఇచ్చుట
10 భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రతిపౌరుడిని భాగస్వామిగా చేస్తూ దేశం వదిలి పారిపోని బహుజనులకు వారి వ్యాపార వ్యవసాయ రంగాలకు గాను రూ. 2,00,000/- (అక్షరాలా రెండు లక్షల రూపాయలను) హామి లేని ఋణాన్ని కేవలం ఆధార్ కార్డు ఆధారంగానే ఇచ్చి, చెల్లింపులనంతరం రెట్టింపు ఋణాలిచ్చి ప్రోత్సాహించుట.
11. రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి చిరు ఉద్యోగి వరకు అందరూ విధిగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే చికిత్స చేయించుకొనుట.
12. ప్రతి పూరిగుడిసెను విశాలమైన వీదులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పక్కా గృహాలను నిర్మించుట.
13. అన్ని సమస్యలకు మూలకారణం అయిన "మద్యపానాన్ని" పూర్తిగా నిషేదించుట.
14. మతం మారినా కులం మరాదు కాబట్టి రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్చను ఎస్సీలకు వర్తింపచేయుట.
15. కార్మికులకు, కర్షకులకు, వలస కూలీలకు, వ్యవసాయ కూలీలకు, రూ. 50,00,000/- విధిగా జీవిత భీమాను కల్పించుట.
16. కుటీర పరిశ్రమలను పెట్టాలనే ఆసక్తివున్నవారికి మౌళిక వసతులు కల్పించి, వాటిని అద్దెకిచ్చి వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుట.
17. భూమిలేని ముస్లింలకు, క్రిష్టియన్‌లకు మరియు హిందువులకు ఆయా సంస్థల ఆధీనంలో గల భూములను పంచుట.
18. దేవాదాయ భూములను, భూమిలేని పేద రైతులకు కౌలుకు ఇచ్చుట.
19. రాష్ట్ర పోలీస్ వ్యవస్థను ఒక ప్రత్యేక సంస్థగా రూపొందించుట.
20. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి నమోదైన ప్రతి ఒక ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా కు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ప్రపోర్షనేట్‌గా ప్రభుత్వ అడ్వర్టైజ్‌మెంట్స్‌ను ఇచ్చి ప్రోత్సాహించుట.
21. రాజకీయ, వ్యాపార, ఉద్యోగ రంగాలలో లంచం ఇచ్చే అవినీతి పరులను పాము కంటే విషపూరితమైన వ్యక్తిగా భావించుట.
22. ఎన్నికల్లో డబ్బులు పంచే వ్యక్తులను, ఆయా కుటుంబాలను ఎన్నికల్లో పోటి చేయకుండా, పోటీకి అనర్హులుగా ప్రకటించుట. రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేయుట.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించగలరు
ఆంధ్రప్రదేశ్
డా॥ ప్రత్యూష సుబ్బారావు కన్వీనర్, 9030644440
డా॥ పి. పరమ శివన్, 9440077239
నమ్మి అప్పారావు 9440137451
అమిరిశెట్టి శ్రీధర్ 9491664469
దేవి 9394668555
యం. కమలాకర్ రావు, 9393921011
సొంటి నాగరాజు, 9959488555
కె. హనుమంత్‌రావు ముదిరాజ్ 9392004473
అనుశ్చచంద్ర ప్రసాద్ 7989747376
తెలంగాణ
మల్లెల రామనాథం, 9346939481
అరెపల్లి రాజేందర్, 9440918371
డా॥ గుండు కిష్టయ్య ముదిరాజ్, 9948335870
నాగుల శ్రీనివాస్ యాదవ్, 9849170810
లాల్ కృష్ణ ప్రసాద్,
రమ్య కురుమ,
ఉప్పు సత్యనారాయణ, 8688300704
డి. గోవర్ధన్, 9963300551
Central Working Committee Members :
జె.బి. రాజు బహుజన IIS-vrs నిశాంత్ బహుజన
డా॥ గూడూరు సీతామహాలక్ష్మి 8008840506
గుంజి నరసింహా రావు 7995914086
దూలపల్లి వాణి 8019033885
నేషనల్ కన్వీనర్ డా॥ కె. శివభాగ్యారావు బహుజన IRS-vrs
జై భీమ్... జై పూలే... జై భారత్


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com